


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 05-10-2019 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 23 పేజీలు : 8 వెల : 1 రూపాయి




## నేను చూశాను.. నేను విన్నాను.. నేను ఉన్నాను

# వైయస్ఆర్ వాహన మిత్ర


- పథకాన్ని ప్రారంభించిన సీఎం జగన్
- ఆటో, ట్యాక్సీ, క్యాబ్ డ్రైవర్లకు ఆర్థిక భద్రత
- మాట ఇచ్చిన చోటే పథక ప్రారంభం
- ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు రూ. 10 వేల చొప్పున సాయం

పశ్చిమ గోదావరి (ఏలూరు): నేను చూశాను.. నేను విన్నాను..నేను ఉన్నాను అనే మాటకు కట్టుబడి, చెప్పిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం 'వైఎస్సార్ వాహన మిత్ర' పథకానికి శ్రీకారం చుట్టామని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఆటో, క్యాబ్, కార్లు నడుపుకుని జీవించే పేద వర్గాలకు ఆర్థిక భద్రత కల్పించడం కోసం ఏటా రూ. 10 వేలు అందించే 'వైఎస్సార్ వాహనమిత్ర' పథకాన్ని సీఎం వైఎస్ జగన్ శుక్రవారం ఏలూరులో ప్రారంభించారు. ఇచ్చిన మాట చోటు నుంచే పథకానికి శ్రీకారం చుట్టడం విశేషం. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా ఆటో డ్రైవర్ల కష్టాలు చూసి చలించిన వైఎస్ జగన్ ఏలూరులో జరిగిన బహిరంగ సభలో

తరువాయి 2లో..




## 22 అంశాలతో
## ప్రధాని మోదీకి సీఎం కేసీఆర్ వినతి



ఢిల్లీ: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 22 అంశాలతో కూడిన వినతిపత్రాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీకి అందజేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం కేసీఆర్ శుక్రవారం ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లను కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చిం చారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీతో సీఎం కేసీఆర్ గంటకుపైగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై మోదీకి వినతిపత్రం ఇచ్చారు. వినతి పత్రంలోని అంశాలు ఈ విధంగా ఉన్నాయి. తెలంగాణలో వెనుకబడిన జిల్లాలకు రూ.450 కోట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్‌హెచ్ఏఐ సాయంతో ఆదిలాబాద్ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పునరుద్ధరించాలని కోరారు. తెలంగాణ హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను 24 నుంచి

తరువాయి 2లో..

## బంగ్లా కోస్ట్‌గార్డ్ అదుపులో ఆంధ్రా జాలర్లు

విజయనగరం తిప్పలవలస (మం) జాలర్లు
బంగ్లా అధికారులకు విశాఖ యంపీ ఎంవీవీ లేఖ

విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు జాలర్లను బంగ్లాదేశ్ కోస్ట్‌గార్డ్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. గత నెల 24న విశాఖ నుంచి 8 మంది మత్స్యకారులు చేపల వేటకు వెళ్లారు. పారదీప్ దాటిన తరువాత మత్స్యకారులు ప్రయాణిస్తున్న బోటు ఇంజిన్‌లో లోపం తలెత్తింది. దీంతో వారు పారాచూట్ సాయంతో బోట్‌ను నిలిపివేసినా.. వాతావరణం సహకరించలేదు. కరెంట్ తీవ్రతతో వారు ప్రయాణిస్తున్న బోటు భారత్ సరిహద్దులు దాటి బంగ్లాదేశ్ సముద్ర జల్లాలోకి ప్రవేశించింది. దీంతో తీర ప్రాంతంలో గస్తీ నిర్వహిస్తున్న బంగ్లా కోస్ట్‌గార్డ్ సిబ్బంది భారత మత్స్యకారులను అదుపులోకి తీసుకున్నారు. కాగా, బంగ్లా

తరువాయి 2లో..

# కిటకిటలాడిన తిమిరం సంత

**- కోళ్లు, గొర్రెలకు గిరాకీ**



దేవరాపల్లి : విజయదశమి పురస్కరించుకొని మండలంలోని తిమిరం వారపు సంత శుక్రవారం కొనుగోలుదారులతో కిటకిటలాడింది. ప్రతి శుక్రవారం జరిగే ఈ సంతకు దసరా మరో మూడు రోజులు గడువు ఉండడంతో కోళ్లు, గొర్రెలు కొనుగోలు దారుల తాకిడి ఎక్కువైంది. దీనితో శుక్రవారం సంత కళకళలాడింది. ఈ సంతకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి కొనుగోలు దారులు తరలిరావడంతో కోళ్లు, గొర్రెలు, మేకలు అమ్మకానికి డిమాండ్ పెరిగింది. దీనితో అమ్మకం దారుల్లో ధీమా వచ్చింది. సాయంత్రం వరకు సంత కొనసాగింది. ఈ సంతలో కోళ్లు, గొర్రెలు. మేకలు భారీగా అమ్మకాలు జరగడంతో ఒక రోజులోనే కోట్లు రూపాయలు చేతులు మారాయి, స్థానిక హోటల్, చిరు దుకాణాలు రద్దీగా మారాయి. కొనుగోలు చేసిన కోళ్లు, గొర్రెలు, మేకలు తరలించడంలో వాహనాలకు గిరాకీ పెరిగింది. ఈ సంతలో ఆశీలు వసూళ్లు లేకపోవడం విశేషం.

## చెట్టుపల్లిలో 4 కోట్లు ఉపాధి పనులకై గ్రామసభ

### రైతు భరోసా నమోదు వేగవంతం చేయాలన్న నానాజీ




నర్సీపట్నం : వాలంటీర్లంతా రైతు భరోసా కై నమోదు వేగంగా చేయాలని వైసీపి నాయకులు నానాజి కోరారు. శుక్రవారం సచివాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూమి కలిగిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సహాయం పొందడానికి అర్హత ఉందని ఆయన స్పష్టం చేశారు. గ్రామంలో ఉపాధి హామీ పథకాన్ని సంవత్సర కాలంలో చేపట్టే పనులకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు మండల ఏపిఓ పి. ఈశ్వరరావు తెలిపారు. 3 కోట్ల 91 లక్షలు అంచనాలు పనులకు ఆమోదం కోసం సభ జరిగిందని ఆయన అన్నారు. సచివాలయం కార్యదర్శి గెడ్డం రమణ, వీఆర్వో బోళెం రామచంద్ర, టెక్నికల్ అసిస్టెంట్ శివలక్ష్మి, రైతులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# పట్టాలు తప్పిన డోన్ ట్రైన్



అనంతగిరి : కిరండోల్ నుండి విశాఖపట్నం వచ్చే అయిరన్ ఓరు తరలిస్తున్న ట్రైను శుక్రవారం ఉదయం సుమారు 9:30 గంటల ప్రాంతంలో బొ ర్ర రైల్వే స్టేషన్ వద్ద పట్టాలు తప్పడంతో ఉదయం 10 గంటలకు రావాల్సిన విశాఖపట్నం పాసింజరు సుమారుగా రెండు గంటల 30 నిమిషాలకు ఆలస్యంగా వచ్చింది అలాగే ఒంటిగంట 1,30, ముప్పై గంటలకు రెండవ పాసింజర్ కూడా రెండు గంటల 30 గంటలకు రావడంతో ప్రయాణి కులు పిల్లా పాపలతో తీవ్ర ఇబ్బంది లకు గురి అయ్యారు రైల్వే సిబ్బంది చక్రాలను దారి మళ్లించడంతో దాంతో విశాఖపట్నం పాసింజర్ రైల్లు రాకపోకలు కొనసాగాయి.

## గోవాడ షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు

# దసరాకు తీపి కబురు

*- 20 శాతం బోనస్ ఇవ్వడానికి ఫ్యాక్టరీ ఛైర్మన్ ఆమోదం*

*- ఫ్యాక్టరీ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ముందుగా 10 శాతం చెల్లింపు*

*- షుగర్ ఫ్యాక్టరీ వర్కర్సు గుర్తింపు యూనియన్ నాయకులు*

*- శరగడం రామునాయుడు*



చోడవరం : దసరాపండుగ సందర్భంగా గోవాడ షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు తీపి కబురును అందిస్తున్నట్లు ఫ్యాక్టరీ వర్కర్సు గుర్తింపు యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు శుక్రవారం తెలిపారు.

కార్మికులకు దశరాబోనస్ మంజూరుపై ఫ్యాక్టరీ ఛైర్మన్ అయిన జిల్లా కలెక్టరును స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, ఎం.డి వి.సన్యాసినాయుడు, ఫ్యాక్టరీ వర్కర్సు గుర్తింపు యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రాయి సూరిబాబుతో కలసి శుక్రవారం వెళ్లి 20 శాతం బోనస్ ఇచ్చేందుకు ఒప్పించి, ఫైలుపై సంతకం చేయించుకురావడం జరిగింద న్నారు.

ఫ్యాక్టరీ ఆర్థిక పరిస్థితి బాగోలేని కారణంగా, ఫ్యాక్టరీలో అందుకు సరిపడ డబ్బులు లేని కారణంగా కలెక్టరుగారి ఆదేశాల మేరకు ముందుగా 10 శాతం బోనస్ వెంటనే చెల్లించనున్నారని, అలాగే మరి కొద్ది రోజులలో మిగిలిన బొనస్ రావలసిన జీతాలు ఇవ్వడం జరుగుతుందని యూనియన్ నాయకులు రామునాయుడు తెలిపారు.

## ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రచారోద్యమంలో ప్రజలందరూ పాల్గొనాలి



అచ్యుతాపురం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ నెల 10 నుండి 16 వరకు సిపిఎం ఇతర వామపక్షాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచారోద్యమంలో ప్రజలందరు పాల్గొనాలని సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు . శుక్రవారం స్థానిక సిపిఎం కార్యలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఎం నాయకులు రొంగలి రాము , కర్రి అప్పారావు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చి 100 రోజులు అయిన దేశం ఆర్థిక సంక్షోభం లో ఉంటె కార్పొరేట్ సంస్థలకు లక్ష కోట్లు పన్ను మినహాయింపు ప్రకటిచిందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రవేటుపరం, కార్మిక చట్టాల మార్పు, రాష్ట్రంలో ఇసుక కొరత తదితర ప్రజా వ్యతిరేక విధానాలపై జరిగే ప్రచారోద్యమంలో ప్రజలందరు పాల్గొనాలన్నారు.ఈ సమావేశంలో సిపిఎం నాయకులు కూండ్రపు సోము నాయుడు, బుద్ధా రంగారావు, చోడిపల్లి అప్పారావు తదితరులు ఉన్నారు.

మొదటి పేజీ తరువాయి

## వైయస్ఆర్ వాహన మిత్ర

ఆటో డ్రైవర్లకు రూ. 10 వేల చొప్పున.. ఐదేళ్లలో రూ. 50 వేలు జమ చేస్తాం. కులాలు, మతాలు, ప్రాంతాలు, పార్టీలు చూడకుండా అర్హత ఉన్న ప్రతీ అర్హుడికి ఈ పథకం అందేలా చూడాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాము. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి ఆర్థిక సహాయం అందిస్తాం. ఇప్పటివరకు వైఎస్సార్ వాహనమిత్ర పథకానికి దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ ఈ రోజు నుంచే పథకం అమలుకానుంది. ఇంకా అర్హులు ఎవరైన ఉంటే వారికి ఈ నెల 30 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఇస్తున్నాం. వారికి వచ్చే నెల నుంచి నగదును అందిస్తాం. ఇలాంటి ఆర్థిక సహాయం దేశ చరిత్రలో ఎక్కడా లేదు. కేవలం ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే ఇలాంటి బ ృహత్తర పథకాలు అమలవుతున్నందుకు గర్వంగా ఉంది. రానున్న రోజుల్లో ఇలాంటి మరెన్నో పథకాలతో ప్రతీ పేదవాడిని ఆదుకుంటామని మాట ఇస్తున్నాను.

## 22 అంశాలతో ప్రధాని మోదీకి సీఎం కేసీఆర్ వినతి

42కు పెంచడం, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఏర్పాటు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యూకేషన్ అండ్ రీసెర్చ్ కేంద్రం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరారు. కొత్త జిల్లాల్లో 23 జవహర్ నవోదయ విద్యాలయాల మంజూరు చేయాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టుల పనుల పూర్తికి నిధులు విడుదల, నీతిఆయోగ్ సిఫారసు చేసిన మిషన్ కాకతీయ, మిషన్ భగీరథకు ఆర్థిక సహాయం చేయాలన్నారు. ఖమ్మం జిల్లాలోని బయ్యారం వద్ద స్టీల్ ప్లాంటు ఏర్పాటు కోరుతూ, మెదక్ జిల్లా జహీరాబాద్‌లో నిమ్జ్ ఏర్పాటుకు నిధుల విడుదల చేయాలన్నారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజైన్ ఏర్పాటు కోరారు. రాష్ట్రంలో ఎస్సీల ఉపవర్గీకరణ అంశం పరిశీలించాలని, కరీంనగర్‌లో పీపీపీ మోడల్ కింద ట్రిపుల్ ఐటీ మంజూరు అంశం ప్రధాని దృష్టికి తెచ్చారు. ఉపాధి, విద్యలో బీసీలకు రిజర్వేషన్ల పెంపు అంశం, పార్లమెంటు, శాసనసభలో ఓబీసీలు, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. నాగర్‌పూర్, వరంగల్-హైదరాబాద్ పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటు, పీఎంజీఎస్‌వై కింద గ్రామాల్లో 4 వేల కిలోమీటర్ల మేర రహదారులకు నిధులు కేటాయించాలని కోరుతూ సీఎం కేసీఆర్ ప్రధాని మోదీకి వినతిపత్రం అందజేశారు. దాదాపు గంట పాటు వీరి భేటీ కొనసాగింది.

ప్రధానితో భేటీ ముగిసిన తర్వాత కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం కేసీఆర్ సమావేశమయ్యారు. కేసీఆర్ పాటు రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్, కేశవరావు, పలువురు ఎంపీలు ఉన్నారు. 15 నిమిషాల పాటు సమావేశం సాగింది. రాజీవ్ రహదారి విస్తరణకు కంటోన్మెంట్ భూముల అప్పగించాలని రాజ్‌నాథ్‌ను సీఎం కేసీఆర్ కోరారు. అనంతరం ఆయన హైదరాబాద్‌కు బయలుదేరారు.

## బంగ్లా కోస్ట్‌గార్డ్ అదుపులో ఆంధ్రా జాలర్లు

లేదు. కరెంట్ తీవ్రతతో వారు ప్రయాణిస్తున్న బోటు భారత్ సరిహద్దులు దాటి బంగ్లాదేశ్ సముద్ర జల్లాలోకి ప్రవేశించింది. దీంతో తీర ప్రాంతంలో గస్తీ నిర్వహిస్తున్న బంగ్లా కోస్ట్‌గార్డ్ సిబ్బంది భారత మత్స్యకారులను అదుపులోకి తీసుకున్నారు.

కాగా, బంగ్లా కోస్ట్‌గార్డ్ అదుపులో ఉన్న మత్స్యకారుల స్వస్థలం.. విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం తిప్పలవలస. వారు జీవనోపాధి కోసం.. విశాఖ ఫిషింగ్ హార్బర్ కేంద్రంగా చేపల వేటకు వెళుంటారు. మత్స్యకారులను బంగ్లా అధికారులు అదుపులోకి తీసుకోవడంతో.. వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. వారిని విడిపించేందుకు మత్స్యకార సంఘాల నేత జానకిరామ్ సాయంతో బోటు యజమాని వాసుపల్లి రాము.. విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణను ఆశ్రయించారు.

## ప్రతి నియోజకవర్గానికి రూ.10 కోట్లు ఇవ్వాలి

శుక్రవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి జిల్లా నీటి యాజమాన్య సంస్థ(డ్వామా) పీడీల సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, కమిషనర్ గిరిజా శంకర్‌తోపాటు13 జిల్లాల డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల గురించి చర్చించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని, గతేడాది కంటే కనీసం 20 శాతం అధికంగా పనిచేయాలని సూచించారు. ప్రగతిపై ప్రతి నెల ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ల ఆధ్వర్యంలో సమీక్షలు నిర్వహించాలని, ప్రతి నియోజకవర్గానికి రూ.10 కోట్లు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం(నరేగ) కింద ఇవ్వాలని కలెక్టర్లకు మంత్రి పెద్దిరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. డ్రైనేజీ, మురుగునీటి శుద్ధి వంటి కార్యక్రమాలు చేపట్టి, ప్రాధాన్యత క్రమంలో గ్రామస్థాయిలో ప్రతిపాదిత పనులు చేయాలని ఆయన పేర్కొన్నారు. గ్రామ సచివాలయాలు, అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీలు, స్కూళ్లలో వసతులపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పినట్లు ''నాడు-నేడు'' అనే విధంగా స్కూళ్లను ఆధునీకరించాలని అన్నారు. 40 వేలకు పైగా వున్న పాఠశాలలకు ప్రహరీ, మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని అంతర్గత రహదారులు, హార్టికల్చర్, మత్స్య పెంపకం వంటివి ప్రోత్సహించాలని సూచించారు. 11వేలకు పైగా వున్న గ్రామ సచివాలయాలకు ఉపాధి హామీని వర్తింపజేయాలని... అవసరైన చోట్ల కొత్త భవనాలు నిర్మించాలని.. ప్రస్తుతం ఉన్న వాటికి అదనపు గదుల నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు. కేంద్రం నుంచి నిధులు మరింత రావాలంటే, నరేగ పురోగతిలో ముందుండాలని మంత్రి సూచించారు. అదే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్‌లపై ఫిర్యాదులు వస్తే వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని.. అలాగే మొక్కల సంరక్షణ, ప్లాంటేషన్‌లపై దృష్టి సారించాలని, ట్రీగార్డుల కోసం అన్ని జిల్లాల నుంచి కొటేషన్లు తెప్పించుకుని తక్కువ రేటును నిర్ణయించాలని అన్నారు. చిత్తూరు జిల్లాలో కూలీలు వలసలు వెళ్లకుండా చూడాలని ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరి సేవ పథకం కింద గ్రామ సచివాలయాలు నిర్మించాలని, వెంటనే వాటికి టెండర్లు పిలవాలని సూచించారు. 'ఉద్దానం' వంటి ప్రాంతంలో వెంటనే నరేగ కింద ప్లాంటేషన్ చేపట్టాలని, ప్రభుత్వం అందించే పక్కా గృహాలకు 90 రోజుల ఉపాధి పని దినాలను సద్వినియోగం చేయాలని పేర్కొన్నారు. నరేగ కింద ఎంపీలు ప్రతిపాదించే పనులకు ఎంపీ నిధులు కూడా తీసుకోవాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు.

# గిరిజన ఉత్పత్తుల ప్రదర్శనకు వేదిక డ్వాక్రా బజార్

### రహదారులు భవనాల శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్



శ్రీకాకుళం : గిరిజన ఉత్పత్తుల ప్రదర్శనకు ఒక వేదిక డ్వాక్రా బజార్ అని రాష్ట్ర రహదారులు భవనాల శాఖామాత్యులు ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక పి.ఎస్.ఎన్.ఎం.హైస్కూలు మైదానంలో సిక్కోలు డ్వాక్రా బజార్ -2019 ను మంత్రి ప్రారంభించారు. ఈ ప్రదర్శన 3 రోజుల పాటు వుంటుందని తెలిపారు. ప్రభుత్వం మొట్టమొదటిసారిగా శ్రీకాకుళంలో డ్వాక్రా బజార్ ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరిగిందని, దీని ద్వారా గిరిజనుల జీవనప్రమాణాలను మెరుగుపడతాయని తెలిపారు. మంచి నాణ్యతతోను, పరిశుభ్రతతోను తయారుచేసిన గిరిజన ఉత్పత్తులు డ్వాక్రా బజారులో వుంచారని తెలిపారు. కొర్రలు, సామలు, రాగులు, జొన్నలు వంటి ఆరోగ్యకరమైన గిరిజన ఉత్పత్తులు ఇక్కడ వున్నాయని తెలిపారు. 38 స్టాల్స్ లో 50 రకాల ఉత్పత్తులు ప్రదర్శనలో వుంచారన్నారు. కార్పోరేట్ ఉత్పత్తులకు ధీటుగా ఇవి వున్నాయని, స్థానికంగా దొరికే ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కలుగుతుందన్నారు. ప్రజలు వీటిని విరివిగా కొనుగోలు చేసి మంచి ఆరోగ్యాన్ని పొందడంతో పాటు, గిరిజన ఉత్పత్తులకు ప్రోత్సాహం కలిగించాలన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మెప్మా స్వయంశక్తి సంఘాల మహిళలు స్వయంగా తయారు చేసిన అనేక రకాల వస్తువులతో పాటు తినుబండారాలను ప్రదర్శించడం హర్షణీయమన్నారు. డ్వాక్రా బజారులోని స్టాల్స్ ను, ఫుడ్ కోర్టును జిల్లా కలెక్టర్ తో పాటు మంత్రి పరిశీలించారు. మిల్లెట్లతో తయారు చేసిన బిస్కెట్లను రుచి చూసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జె.నివాస్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎ.కళ్యాణ చక్రవర్రి, మెప్మా పథక సంచాలకులు కిరణ్ కుమార్, ఎస్.సి.కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ సి.హెచ్.మహాలక్ష్మి, విశ్రాంత జె.సి.2 పి.రజనీకాంతారావు, బెజ్జిపురం యూత్ క్లబ్ డైరక్టర్ ప్రసాదరావు, ఆర్ష స్వచ్ఛంద సంస్థ డైరక్టర్ ఎన్.సన్యాసిరావు తదితరులు హాజరైనారు.





## తాణాంలో భారీ అన్నసమారాధన

### మాజీ జడ్పిటిసి పైలా చేతుల మీదుగా ప్రారంభం

పరవాడ: పరవాడ మండలము తాణాం గ్రామంలో దుర్గాదేవినవరాత్రుల సందర్భంగా అదర్శమోటారు వర్కర్స్ అద్వర్యంలో శుక్రవారము భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఈ అన్నసమారాధనను మాజీ జడ్పిటిసి సభ్యులు పైల జగన్నాదరావు హజరై అయన చేతులు మీదుగా ప్రారంభించారు. ప్రజలు వద్దనుండి విశేష స్పందన లభించింది. గ్రామంలో గల ప్రజలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గోనీ అమ్మ వారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వర్రి పరిదేశి నాయుడు, డిఎమ్ ఎల్ నాయుడు, పైల రమణ, మరియు అదర్శ మోటారు వర్కర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్రికెట్ పోటీల్లో కాకినాడ న్యాయవాదులు



కాకినాడ: రాష్ట్రస్థాయిలో జరిగిన న్యాయవాదుల క్రికెట్ పోటీల్లో విశేష ప్రతిభ కనపరిచిన కాకినాడ న్యాయవాదుల బి క్రికెట్ టీమ్‌కు అరుదైన గౌరవం దక్కింది.భారత దేశ వ్యాప్తంగా ఢిల్లీలో జరగనున్న న్యాయవాదుల క్రికెట్ టీంలో ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున ఆడేందుకు కాకినాడ న్యాయవాదులకు అవకాశం దక్కింది.ఈ మేరకు కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటికలపూడి శ్రీనివాసరావు,కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు పెద్దిరెడ్డి భావనారాయణ,బార్ కౌన్సిల్ సభ్యుడు నరహరిశెట్టి రవిక ృష్ణ తదితరులు క్రికెట్ టీం ను అభినందించారు. ఈ క్రికెట్ టీంలో న్యాయవాదులు సునీల్ కాంత్ అశోక్ కుమార్ ,విజయ నాయుడు ,సాయి కుమార్ తదితరులు ఆంధ్ర జట్టు తరపున జాతీయ క్రీడలో పాల్గొంటున్నారు. ఈ నెల ఆరవ తేదీ నుంచి 13వ తేదీ వరకు ఈ పోటీలు జరగనున్నాయి.

## పొగాకు నియంత్రణ అమలు పరచాలి: డా.ప్రశాంత్

కాకినాడ: పొగాకు నియంత్రణ కార్యక్రమాన్ని పగడ్బంధీగా అమలు చేయాలని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ప్రోగ్రాం అధికారి డా. ఈ.ప్రశాంత్ సూచించారు. జాతీయ పొగాకు నియంత్రణ దినోత్సవం సందర్భంగా స్థానిక రోటరీ హాలులో అవగాహన సదస్సు జరిగింది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు వినియోగంతో ప్రపంచ వ్యాప్తంగా సంవత్సరానికి 60లక్షల మంది చనిపోతుంటే ఒక్క భారత దేశంలోనే 10లక్షల మంది చనిపోతున్నారని ముఖ్యంగా పొగను పీల్చడంతో గర్భిణీ స్త్రీలు, పిల్లలు, వ్యాధుల బారిన పడుచున్నారన్నారు.ప్రతీ 6నిమిషాలకు పొగాకు సంబందిత వ్యాధితో ఒకరు మరణిస్తున్నారని పొగాకులో అత్యంత ప్రమాదకరమైన 4వేల రసాయన మిశ్రమాలు,200ల రకాల విష పదార్థాలు,60 రకాల కేన్సర్‌కు కారణమయ్యే పదార్థాలు ఉంటాయని తెలిపారు.

# గీతం 'వర్సిటీలో "నిర్వాణ" యువ సమ్మేళనం

సాగర్‌నగర్‌: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులు సభ్యులుగా గల ఐఇఇఇ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో యువ సాంకేతిక సమ్మేళనం "నిర్వాణ" శుక్రవారం వందలాది మంది విద్యార్థుల సమక్షంలో అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా విశాఖపట్నం బెల్, రిసెర్చి అండ్ డెవలప్‌మెంట్ అదనపు జనరల్ మేనేజర్ బిక్రామదిత్య రాయ్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కమ్యూనికేషన్ మరియు ఎలక్ట్రానిక్స్ రంగంలో వస్తున్న సరికొత్త మార్పుల పట్ల యువత అవగాహన పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులు మంచి అలవాట్లను, సంస్కృతిని నేర్చుకుని, వారి ఆసక్తిగల రంగంలో రాణించటానికి కృషి చేయాలని సూచించారు. ఆంధ్ర ఎలక్ట్రానిక్స్, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ కె.వి.శ్రీరామ్ కాలానుగుణంగా వస్తున్న సాంకేతిక మార్పులను ఆయన వివరించారు. పెట్టుబడి మరియు ఉత్పత్తి రంగంలో వస్తున్న మార్పులపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఇఇసిఇ విభాగం ప్రొఫెసర్ డి.ఎలజిబెత్‌రాణి, ఇసిఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ పి.వి.వై .జయశ్రీ, సిఎస్ఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ కె.తమ్మిరెడ్డి, ఐఇఇఇ స్టూడెంట్ బ్రాంచి కౌన్సిలర్ కె.ఎమ్.చిస్టి, ఐఇఇఇ స్టూడెంట్ చైర్మన్ సాయి ఆషిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మెస్‌లో భోజన నాణ్యత పరిశీలన

## రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్



ఆంధ్రవిశ్వవిద్యాలయం మెస్‌లలో విద్యార్థులకు అందించే భోజన నాణ్యతను వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ పరిశీలించారు. శుక్రవారం ఉదయం ఏయూ ఆర్ట్స్ కళాశాల పరిధిలోని విద్యార్థుల మెస్‌లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యత పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలసి అక్కడే భోజనం చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, భోజన నాణ్యత పెంపుదల చేయాలని సిబ్బందించి సూచించారు. రిజిస్ట్రార్ వెంట చీఫ్ వార్డెన్ యోహన్ బాబు, అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు, వార్డెన్లు వెంకటేశ్వర రావు, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంపన్నుల అనుకూల విధానాలను తిప్పికొట్టండి

- మోడీ ప్రభుత్వ ఆర్థిక విధానాలపై 10 నుంచి 16 వరకు నిరసన కార్యక్రమాలు
- ప్రజలు సహకరించాలని సిపిఎం, సిపిఐ విజ్ఞప్తి



విశాఖపట్నం: మోడి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలపై ఈ నెల 10 నుంచి 16 వరకు జిల్లా, నగరంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సిపిఎం, సిపిఐ పిలుపునిచ్చాయి. ప్రజలు భాగస్వాములై సహకరించాలని విజ్ఞప్తిచేశాయి. శుక్రవారం సిపిఎం జిల్లా కార్యాలయంలో సిపిఎం జిల్లా, నగర కార్యదర్శులు కె.లోకనాథం, డాక్టర్ బి.గంగారావు, సిపిఐ నగర కార్యదర్శి ఎం.పైడిరాజు, ఈశ్వరరావు చర్చించారు. చర్చల వివరాలను పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు.

మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంపన్నుల అనుకూల విధానాలు వల్ల ఆర్థిక మాంధ్యం తీవ్రమవుతోంది. బ్యాంకులకు అప్పులు ఎగ్గొట్టిన పారిశ్రామికవేత్తలకు రెండు లక్షల కోట్లు రాయితీలిచ్చి పేద, సామాన్య ప్రజలపై దాడికి సిద్ధపడింది. ఆటోమొబైల్ రంగం దెబ్బతినడంతో మూడు లక్షల మంది ఉపాధి కోల్పోయారు. ఇసుక కొరత వల్ల భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డునపడుతున్నారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశన్నంటుతున్నా నియంత్రించే చర్యలు చేపట్టడంలేదు. దీంతో సాధారణ ప్రజలు జీవితాలపై అదనపు భారం పడుతుంది. ఆర్థిక రంగంలో వస్తున్న మార్పులను ప్రజలకు ఉపయోగపడేలా కాకుండా భారాలు మోపే పద్ధతిని మోడీ అనుసరిస్తున్నారు. మోడి ప్రభుత్వం అమలుచేస్తున్న ఆర్థిక విధానాల ప్రమాదాలను ప్రజలకు కరపత్రాలు, సదస్సులు, సెమినార్, సభలు ద్వారా వివరించనున్నామని వాకు పేర్కొన్నారు. ఈ నెల 10 నుంచి 15 వరకు జిల్లా, నగరంలో మోడీ ప్రభుత్వ విధానాల ప్రమాదంపై ఇంటింటి ప్రచారం, 16న మండల, వార్డు, ప్రధాన కూడళ్లలో రాస్తారోకోలు నిర్వహించనున్నామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు విరివిగా పాల్గొని మద్దతు ఇవ్వాలి.


## ఉత్తర రైల్వే

ఇ-ప్రొక్యూర్‌మెంట్ పద్ధతి ద్వారా టెండర్‌ల ఆహ్వానం

టెండరు ప్రకటన నెం. 05/2019-2020 తేది: 04.10.2019

కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్, ఉత్తర రైల్వే న్యూఢిల్లీ-110001 వారు ఇ-ప్రొక్యూర్‌మెంట్ విధానంపై భారతరాష్ట్రపతి తరపున దిగువ ఐటమ్‌ల సరఫరా కొరకు టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

| క్ర.సం. | టెండరు నెం. | వివరణ | పరిమాణం | ధరావత్తు సొమ్ము రూ.ల్లో | టెండరు డాక్యుమెంట్ల ఖరీదురూ.లో | గడువు తేది |
|---|---|---|---|---|---|---|
| 01. | 02191757ఎ | ఫైర్ రిటార్డెంట్‌తో కండెన్సర్ ఫ్యాన్ | 1699 నెం.లు | 74250/- | 00 | 07.11.19 |
| 02. | 19190915ఎ | ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ | 19 నెం.లు | 263440/- | 00 | 11.11.19 |
| 03. | 14192216 | ప్రకృతి & అసహజ ఫైబర్ థెర్మోసెట్ | 2754 నెం.లు | 237120/- | 00 | 11.11.19 |
| 04 | 09173036ఎ | పెట్రోలియం హైడ్రోకార్బన్ సాల్వెంట్ | 73768 లీటర్లు | 88790/- | 00 | 11.11.19 |

గమనిక : పూర్తి వివరాలను ఐఆర్ఇపిఎస్ సైట్ www.ireps.gov.in లో డౌన్ లోడ్ చేసుకొనవచ్చును. ఇ-టెండర్ల పద్ధతి ద్వారా టెండర్లో పాల్గొనదలచిన సంస్థలు తమను పై వెబ్‌సైట్ నందు ఎలంక్ట్రానికలీ నమోదు చేసుకొన వలెను. ఇందు కొరకు వారు భారతప్రభుత్వ ఐటి చట్టం 2000 ప్రకారం ఆమోదిత సర్టిఫైయింగ్ సంస్థలనుండి క్లాస్ III డిజిటల్ సర్టిఫికెట్ (ఒక వేళ ఇప్పటివరకు పొందని ఎడల) పొందవలెను. ఇ-టెండరు పద్ధతిలో మ్యాన్యువల్ ఆఫర్లను ఆమోదించబడవు.

3206/19

వినియోగదారులకు చిరునవ్వుతో సేవలు


# డిసిఎంఎస్ విభాగాధిపతిగా ఆచార్య షీబారాణి

ఆంధ్రవిశ్వవిద్యాలయం : కామర్స్‌మేనేజ్‌మెంట్ విభాగాధిపతిగా డి.ఎం షీబా రాణి నియమితులయ్యారు. వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో ఉత్తర్వులను అందజేసి అభినందించారు.


## ఉత్తర రైల్వే

ఇ-ప్రొక్యూర్‌మెంట్ పద్ధతి ద్వారా టెండర్‌ల ఆహ్వానం

సీనియర్ డివిజనల్ మెటీరియల మేనేజర్, ఉత్తర రైల్వే మొరదాబాద్-244001 భారతరాష్ట్రపతి తరపున దిగువ ఐటమ్‌ల సరఫరా కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంటు పద్ధతి ద్వారా టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

| క్ర.సం. | టెండరు నెం. | వివరణ | పరిమాణం | ధరావత్తు సొమ్ము రూ.ల్లో | టెండరు డాక్యుమెంట్ల ఖరీదురూ.లో | గడువు తేది |
|---|---|---|---|---|---|---|
| 01. | 97195751ఎ | 03 మాడ్యూల్ మరియు 25 ఆంప్స్ ఉపయోగించి 2 ప్లస్ 1 ఆకృతికరణతో 48 వి / 50 ఎ ఎస్ఎమ్‌పిఎస్ ఆధారిత బ్యాటరీ ఛార్జర్ సరఫరాకు ఉచిత నిర్వహణ విఆర్ఎల్ఎ బ్యాటరీల కోసం ప్రతి. ఆర్‌డిఎస్ఓ స్పెసిఫికేషన్ నం. ఆర్‌డిఎస్ఓ/ఎస్‌పిఎన్/టిఎల్/23/99 (విఇఆర్-4) సవరణ నెం.1 | 25 నెం.లు | 51210.00 | 0.00 | 01.11.2019 |

గమనిక : పూర్తి వివరాలను ఐఆర్ఇపిఎస్ సైట్ www.ireps.gov.in లో డౌన్ లోడ్ చేసుకొనవచ్చును. ఇ-టెండర్ల పద్ధతి ద్వారా టెండర్లో పాల్గొనదలచిన సంస్థలు తమను పై వెబ్‌సైట్ నందు ఎలంక్ట్రానికలీ నమోదు చేసుకొన వలెను. ఇందు కొరకు వారు భారతప్రభుత్వ ఐటి చట్టం 2000 ప్రకారం ఆమోదిత సర్టిఫైయింగ్ సంస్థలనుండి క్లాస్ III డిజిటల్ సర్టిఫికెట్ (ఒక వేళ ఇప్పటివరకు పొందని ఎడల) పొందవలెను. ఇ-టెండరు పద్ధతిలో మ్యాన్యువల్ ఆఫర్లను ఆమోదించబడవు.

3196/2019

వినియోగదారులకు చిరునవ్వుతో సేవలు


# ఔత్సాహిక యువ పారిశ్రామిక వేత్తల భేటి

సాగర్‌నగర్ : ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్శులకు ప్రాంగణ రియామకాలు మాత్రమే లక్ష్యం కాకూడదన్న అభిప్రాయంతో బిటెక్ ఉత్తీర్ణత అనంతరం ఏ విధమైన పారిశ్రామిక అనుభవం, కుటంబ నేపద్యం లేకున్నా పరిశ్రమలు సాపించి విజయాలు సాధింస్తున్న యువ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేధికగా ముఖిముఖి కార్యక్రమాన్న శుక్రవారం ఏర్పాటు చేశారు. "మీట్ ద యంగ్ లీడర్స్" పేరిట జరిగిన ఈ సమావేశంలో అనకాపల్లి వద్ద బ్రెకిట్స్ పేరిట పరిశ్రమలకు బ్లాస్ట్ ఫెర్నెస్‌లో అవసరం అయిన పదర్ధాన్ని తయారుచేస్తున్న పారిశ్రామిక యూనిట్ వ్యవస్థాపకులలో ఒకరైన బోల్లెం రాజ్‌కుమార్, సివిల్ ఇంజనీరింగ్ నేపద్యంలో ఆగస్ట్ ఇన్‌ఫ్రా పేరిట సంస్థను స్థాపించి వివిధ నిర్మాణ పనులు చేపడుతున్న సుధీర్ వేమని, రాపేటి నవ్య వాహిని, పల్లపాటి హరీస్ బృందంతో పాటు ఇండష్ట్రయల్ ఇంజనీరింగ్ నేపద్యంలో మెడ్‌టెక్ జోన్‌లో ప్రొడక్ట్ డిజైన్ స్టూడియెను నెలకొల్పి వైద్య ఉపకరణాలను డిజైన్ చేస్తూ అంతర్జాతీయంగా గుర్తింపు పొంరిన ఇంకొల్లు కృష్ణశాయి తమ అనుభవాలను ఎలాంటి అవసరాటను ఎదుర్కొంటూ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదిగింది ఇంజనీరింగ్ విద్యార్థులకు వివరించారు. త్వరలో చైనాను సందర్శించడానికి ప్రణాళిక రూపొందించుకున్నట్లు మరికొన్ని పారిశ్రామిక యునిట్‌లు ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు. క్షేత్ర స్థాయి అద్యయనం, పెట్టుబడులు, ఉత్పత్తుల మార్కెటింగ్, వార్షిక ప్రణాళికపై విద్యార్థుల సందేహాలు నివృత్తి చేశారు. ఈ తరహా కార్యక్రమాలను భవిష్యత్తులో మరికొన్ని నిర్వహించనున్నట్లు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ అధికారి గురుమూర్తి గంగాధరన్ తెలిపారు.


## ఈస్ట్ కోస్ట్ రైల్వే

అద్దెకు వాహనము

ప్రకటన నెం. WDS29-LMVHiring-MU-2019-22R1

పని పేరు: డీజిల్ లోకో షెడ్/విశాఖపట్నం యొక్క బ్రేక్ డౌన్ నిర్వహణకు హాజరగుటకు మరియు మెటీరియల్స్ కలెక్షన్ కొరకు 01 (ఒకటి) నెంబరు రోడ్డు వాహనం (మల్టీ యుటిలిటి) అనగా మహీంద్రా బొలెరో, టాటా సుమో లేదా అటువంటిది మూడు సంవత్సరాల కాలంనకు అద్దెకు సరఫరా చేయుట.

పని విలువ సుమారు: ₹ 10,71,500.73, బయాన: ₹ 21,400.00, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 2,360.00, పని పూర్తి చేయు కాలం: 36 నెలలు (03 సంవత్సరాలు).

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 25.10.2019న 1100 గంటలు

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహాసీయటమైనది.

అసిస్టెంట్ డివిజనల్ మెకానికల్ ఇంజనీరు (డీజిల్), విశాఖపట్నం

PR-401/K/19-20


# డయల్ యువర్ యూనివర్సిటీ నిర్వహణ



ఆంధ్రవిశ్వవిద్యాలయంలో శుక్రవారం ఉదయం డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమం నిర్వహించారు. వివిధ అంశాలపై విద్యార్థుల సందేహాలకు ఫోన్‌లో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ సమాధానమిచ్చారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకుని వెంటనే సంబంధిత విభాగాలకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో సిడిసి డీన్ ఆచార్య సి.హెచ్ పాండురంగా రెడ్డి, దూరవిద్య సంచాలకులు పి.హరి ప్రకాష్, ప్రవేశాల సంచాలకులు ఆచార్య డి.ఏ నాయుడు, పరీక్షల విభాగం డీన్ ఆచార్య ఎం.జగన్నాధ రావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.వి సుధాకర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వీసీకి అభినందనలు



ఆంధ్రవిశ్వవిద్యాలయం వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని శుక్రవారం ఉదయం డిఎస్ఎన్ఎల్‌యూ పూర్వ గవర్నింగ్ సభ్యురాలు రాయపాటి గిరిజా ఆగస్టీన్ అభినందించారు. వర్సిటీ అభివృద్ధికి ఆచార్య ప్రసాద రెడ్డి చూపుతున్న చొరవ, నిర్వహిస్తున్న కార్యక్రమాలను తెలుసుకుని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఆచార్య టి.షారోన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రంపాలెం జెడ్ పి స్కూల్ విద్యార్థికి బంగారు పతకం



మధురవాడ : చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థి ఎ త్రినాధ్ బాక్సింగ్ పోటీలలో బంగారు పతకం కైవసం చేసుకున్నాడు, అక్టోబర్2,3,4, తేదీలలో విజయవాడ దగ్గర నిడమనూరు వద్ద జరిగిన అండర్ 14 ,(48)కేజీల కేటగిరీలో వివిద జిల్లాకు చెందిన వారితో పోటీ పడి గెలుపొంది బంగారు పతకం సాధించినట్టు స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ పెంట కోట రాము తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ ఎమ్ ఎం రాజాబాబు,అధ్యాపక బృందం త్రినాధ్ ను అభినందించారు.

# సింహాద్రినాధునికి అన్నదానం నిమిత్తం లక్ష విరాళం



సింహాచలం: భక్తుల కొంగుబంగారం సింహగిరికొండపై వేంచేసియున్న సింహగిర వాసునికి విశాఖ సీతమ్మధార ప్రాంతానికి చెందిన ఎం వి డి వి ప్రసాద్ అనే స్వామి భక్తుడు 1లక్ష రూపాయలు విరాళం ను స్వామి అన్నప్రసాధం గాను సమర్పించారు ఈ చెక్ ను శుక్రవారం నాడు ఆయన కుటుంబ సభ్యులు ఆలయ ఏ ఈ ఓ పులి రాంబాబు మరియు స్థానాచార్యులుకు అందజేశారు . అనంతరం ఆలయ అధికారులు వారికి స్వామి వారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ప్రభుత్వ కృష్ణా డిగ్రీ కాలేజీ స్థల రక్షణకై

# ఎస్.ఎఫ్.ఐ చేస్తున్న దీక్ష భగ్నం చేశారు

- పోలీసుల బెదిరింపులు, కుట్రలు అమానుషం
- కృష్ణా కాలేజి కార్యదర్శి బి.కుసుమ




విశాఖపట్నం : ప్రభుత్వ కృష్ణా డిగ్రీ కాలేజీ స్థల రక్షణకై ఎస్.ఎఫ్.ఐ ప్రారంభించిన దీక్షలు మొదటి రోజు మధ్యాహ్నం పోలీసులు భగ్నం చేశారు. ఈ సందర్భంగా క ష్ణా కాలేజి కార్యదర్శి బి.కుసుమ మాట్లాడుతూ. మా కాలేజీ కోసం శాంతి యూతంగా చేస్తున్న దీక్షలను భగ్నం చేయడం చాలా దారుణం అన్నారు. మొదటి నుండి పోలిసులు గంటకోసారి రావడం భేదిరింపులు చేయడం చేస్తూ మా ఒత్తిడి తెస్తూనే ఉన్నారు.

నగర కార్యదర్శి నాయుడు మాట్లాడుతూ విద్యా సంస్థల్లో అడుగు పెట్టి.. విద్యార్థులను కొట్టే హక్కు పోలీసులకు లేదు. విశాఖ నగరం నడి బొడ్డున ఉన్న మన కృష్ణా ప్రభుత్వ కాలేజీ ఎన్నో సంవత్సరాలుగా పేదవాళ్లందరికీ ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యను అందిస్తోంది. అప్పట్లో ఎంతో మంది దాతలు కాలేజీ కోసం, విద్యాభివృద్ధి కోసం స్థలాన్ని ఇచ్చారు. వారు ఇచ్చిన భూమికి వేరే చోట స్థలము లేదా డబ్బు రూపంలో అందరికీ ప్రభుత్వం ముట్టజెప్పింది.

అయితే ఇప్పుడు మరలా అది మా తాత ముత్తాతల భూమి, వారసులుగా తమకు చెందుతుందని కొందరు ఈ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వ సంస్థని కాపాడండి. ఏది ఏమైనా స్థలాన్ని వదిలే ప్రసక్తే లేదు. ఉద్యమాన్ని మరింతగా ఉధ ృతం చేస్తామని విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు.



మహాత్మా గాంధీ 150వ జయంతి పురస్కరించుకొని ఆంధ్రా యూనివర్సిటీలో " గాంధీజీ కలలు కన్న సమాజం" అనే అంశంపై నిర్వహించిన డిగ్రీ స్థాయి వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతి మరియు డిబేటింగ్ పోటీలో కన్సోలేషన్ బహుమతి సమతా కళాశాల విద్యార్థి కైవశం చేసుకోవడం జరిగింది. ఈ పోటీలు ఆంధ్రా యూనివర్సిటీ గాంధీజీ స్టడీ సెంటర్‌లో నిర్వహించారు. అందులో భాగంగా సమతా కళాశాల బీఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతున్న సూరాడ భాస్కరరావుకు ప్రథమ బహుమతి లభించగా ఏయూ వైస్ ఛాన్సలర్ ప్రసాద్ రెడ్డి చేతులు మీదగా భాస్కరరావుకు మెరిట్ సర్టిఫికెట్ మరియు మెముంటోను అందించారు. ఇందుకుగాను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్.విజయా రవీంద్ర మరియు కళాశాల డైరెక్టర్ ప్రొపెసర్ జి.శ్రీనివాసు భాస్కరరావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జి.వెంకటేశ్వరరావు, ఎన్‌సిసి ప్రోగ్రాం అధికారి బి.రాజేష్, బీఎస్సీ హెచ్.ఒ.డి అరుణ మరియు అధ్యాపకులు, విద్యార్థులు, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొని విద్యార్థి భాస్కరరావును అభినందించారు.

# ధరల స్థిరీకరణకై ప్రభుత్వం మూడు వేల కోట్లు విడుదల

## నర్సీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఎమ్మెల్యే గణేష్

## ఎమ్మెల్యే గణేష్‌ని ఘనంగా సత్కరించిన మార్కెట్ కమిటీ కార్యదర్శి

## వేయి మెట్రిక్ టన్నుల సామర్థ్యం గోదాము మంజూరు



నర్సీపట్నం: రైతులు గిట్టుబాటు ధరకు ఇబ్బందులు పడకుండా ముందుగానే ధరల స్థిరీకరణ దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం మూడు వేల కోట్లు విడుదల చేసిందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని శుక్రవారం జరిగిన మార్కెట్ కమిటీ సమావేశంలో రైతులకు వెల్లడించారు. ఎమ్మెల్యే మార్కెట్ కమిటీ గౌరవ అధ్యక్షులుగా శుక్రవారం తొలి సంతకం చేసిన సందర్భంగా మార్కెట్ కమిటీ కార్యదర్శి మంగ వెంకటేశ్వరరావు తదితరులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో మార్కెటింగ్ సంబంధించి ఏడియమ్ కాళేశ్వరరావు ప్రత్యేక సమావేశం ఏర్పాటు. చేశారు . ఆత్మ పిడి, వ్యవసాయ శాఖ ఏడి ,హార్టికల్చర్ ఏడి, రైతులు ఇతర శాఖల అధికారులతో జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలు చర్చకు వచ్చాయి.

రైతుబంధు పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఉచిత పశు వైద్య శిబిరాలు వినియోగించుకోవాలన్నారు. మార్కెట్ యార్డ్ ద్వారా లింకు రోడ్లు వేసేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. గోదాములను కొత్తగా నిర్మిస్తామన్నారు.

1000 మెట్రిక్ టన్నులు నిల్వ చేసే సామర్థ్యం గల గోదాములను 47 నిర్మించేందుకు అనుమతులు లభించాయి అన్నారు. మహారాష్ట్ర నుంచి 150 మెట్రిక్ టన్నుల ఉల్లిపాయలను దిగుమతి చేసుకొని రైతు బజార్ ద్వారా ప్రతి ఒక్కరికి కేజీ ఇరవై ఐదు రూపాయలకే ప్రభుత్వం అందించినట్లు అన్నారు. ధరల స్థిరీకరణకు ప్రభుత్వం పెద్ద పీట వేసిందని అన్నారు .

# అప్పన్నను దర్శించుకున్న ఢిల్లీ క్రైమ్ డీసీపీ రాంగోపాల్ నాయక్



సింహాచలం: సింహగిరిపై వేంచేసి ఉన్న సింహాద్రి అప్పన్నని శుక్రవారం నాడు ఢిల్లీ క్రైమ్ డీసీపీ డా డి రాంగోపాల్ నాయక్ ఐ ఎ యస్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. సింహగిరి చేరుకున్న వీరికి దేవస్థానం ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. కప్పస్థంభం ఆలింగనం అనంతరం స్వామివారికి తమగోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు.అధికారులు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేసారు.

# అంతర్ విశ్వవిద్యాలయం టెన్నిస్ పోటీలకు గీతం

సాగర్‌నగర్‌: ఈ నెల 10 నుంచి 12వ తేది వరకు జరగనున్న దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ టెన్నిస్ (మహిళల) పోటీలలో పాల్గొనే గీతం విశ్వవిద్యాలయం జట్టును ఎంపికచేసినట్లు గీతం స్పోర్ట్సుబోర్డుకార్యదర్శి డాక్టర్ కె.రామకృష్ణారావు తెలిపారు. జట్టులో ఎమ్.అలేఖ్య, ఆర్.భవ్య, శ్రావ్య, కె.సుగుణ నాయుడు సభ్యులుగా ఉంటారని ఆయన పేర్కొన్నారు. జట్టు కెప్టిన్‌గా ఎమ్.అలేఖ్య వ్యవహరిస్తారని తెలిపారు.

## గ్రామ సచివాలయ పోస్టుల ప్రక్రియ పూర్తి

శ్రీకాకుళం, : గ్రామ సచివాలయాల పోస్టుల నియామక ప్రక్రియ శుక్రవారంతో పూర్తికానుందని జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణ అధికారి జి..చక్రధరరావు పేర్కొన్నారు. గ్రామ సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్ గ్రేడ్ 6 మరియు గ్రేడ్ -5 పోస్టుల నియామక ప్రక్రియ శుక్రవారం ఉదయం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణ అధికారి జి.చక్రధరరావు, జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్ ఈ కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించారు. పోస్టులకు ఎంపికైన అభ్యర్థులను స్వయంగా పిలిచి వారు కోరుకున్న గ్రామాలకు పోస్టులను నియమించారు.

# విజయభాను సంపాదకీయం

## కొత్త రాష్ట్రాల ఏర్పాటు

కేంద్రానికి, రాష్ట్రాలకు గల మధ్య సంబంధాల్లో, దక్షిణాది రాష్ట్రాలు కొన్ని దశాబ్దాలుగా కేంద్రం చేతిలో నలిగిపోతున్నాయి. దక్షిణాది రాష్ట్రాల ప్రజల రక్తమాంసాల నుంచి వసూలుచేసిన ఆదాయం ఇక్కడి ప్రజలకు ఉపయోగించకుండా, అభివృద్ధిలో వెనక్కినెడుతున్నారు. కేంద్రానికి, రాష్ట్రాలకు మధ్య రాజకీయపార్టీల మధ్యగల స్పర్థ, గెలుపోటముల సమస్య ఇమిడి ఉంటుంది. రాజ్యాంగ నిర్మాతలు జాతీయోద్యమ స్ఫూర్తితో వారు చీలిపోయిన దేశాన్ని ఒక్కటిచేయడం గురించి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. 70 ఏండ్లు గడిచిన తర్వాత ఆయా రాష్ట్రాలకు, కేంద్రానికి అనే క కొత్త అనుభవాలు, గుణపాఠాలు కలిగాయి. ఒక రాష్ట్రంలోని ప్రభు త్వం తాము తిరిగి ఎన్నిక కావాలని కొన్ని మంచి పనులు చేస్తే తాము గెలుస్తామనుకోవచ్చు. కేంద్రంలో ఉండే పార్టీలు అలా జరిగితే తాము విస్తరించడం, ఎదుగడం సాధ్యం కాదని భావించి రాష్ట్రాల శాసనాలను, పథకాలను అడ్డుకోవచ్చు. నిర్వీర్యం చేయవచ్చు. ఉదాహరణకు తెలంగాణ బీసీ కమిషన్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి పంపిన బీసీ-ఈ గ్రూపు రిజర్వేషన్లను కేంద్రం వ్యతిరేకించడం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జనాభా నిష్పత్తులు మారాయి. అందువల్ల విద్య, ఉద్యోగ, అభివృద్ధి, సంక్షేమరంగాల్లో, సామాజికవర్గాల దామాషా ప్రకారం అన్నింటిని సరిచూసుకోవాల్సిన అవసరం ఉన్నది. సంస్కరించుకోవాల్సిన అవసరం ఉన్నది. ఈ రీత్యా ఆలోచించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్సీలకు 16 ఎస్టీలకు 10, ముస్లిం మైనారిటీల కు 12 శాతం రిజర్వేషన్లు ఉండాలని, బీసీలకు జనాభా దామాషా మేర కు రిజర్వేషన్లు పెంచాలని, తమిళనాడులో అమలవుతున్న 69 శాతం రిజర్వేషన్లను ఆదర్శంగా తీసుకున్నారు. మొత్తం రిజర్వేషన్లు 75-80 శాతం చేయాల్సి రావచ్చునని పలుసార్లు ప్రకటించారు. పెంచుకున్న రిజర్వేషన్లను కేంద్రం ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపించింది కూడా. కానీ కేంద్రం వాటిని పెండింగ్‌లో పెట్టింది. ఒక దశలో వీలుకాదని నిరాకరించింది. ఈ దశలో ఆయా రాష్ట్రాలు ఏం చేయాలి. ఫెడరలిజంలో భాగంగా తమ హక్కులను, అధికారాలను సాధించుకోవాలని కోరుకోవడం సహజం. 50 శాతం మించిన రిజర్వేషన్ల గురించి న్యాయస్థానాలు, అలవికాని, ఆచరణలో సాధ్యం కాని మార్గదర్శకాలు పేర్కొన్నాయి. కొత్త పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగంలో కొన్ని సవరణలు చేసుకోవాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల హక్కులు, అధికారాలు, సంబంధాలకు సంబంధించిన ఆర్టికల్స్‌లలో ఎన్నిచేర్చినా, కేంద్రం ఒక్క వేటుతో అన్నింటిని తన హస్తగతం చేసుకోగలుగుతున్నది. అందువల్ల రాజ్యాంగంలోని ఇతర ఆర్టికల్స్ ద్వారా ఆయా రాష్ట్రాలకు స్వయం సంపూర్ణ అధికారం సాధించడానికి ఇతర మార్గాలు అన్వేషించడం అవసరం. జనాభా ప్రాతిపదికన తీసుకుందామంటే జనాభా లెక్కలను కేం ద్రం తప్ప, రాష్ట్రాలు తీయడానికి వీల్లేదని, తీస్తే వాటికి ప్రామాణికత, గుర్తింపు లేదని పేర్కొన్నది. ఈ దశలో ఇతర మార్గాలను అన్వేషించాలి. కొత్త పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగంలో కొన్ని సవరణలు చేసుకోవాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల హక్కులు, అధికారాలు, సంబంధాలకు సంబంధించిన ఆర్టికల్స్‌లలో ఎన్నిచేర్చినా, కేంద్రం ఒక్క వేటుతో అన్నింటిని తన హస్తగతం చేసుకోగలుగుతున్నది. అందువల్ల రాజ్యాంగంలోని ఇతర ఆర్టికల్స్ ద్వారా ఆయా రాష్ట్రాలకు స్వయం సంపూర్ణ అధికారం సాధించడానికి ఇతర మార్గాలు అన్వేషించడం అవసరం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 2 అనేది కొత్త రాష్ట్రాలను కలుపడం. పార్లమెంట్ శాసనాల ద్వారా కొత్త రాష్ట్రాలను, దేశంలో చేర్చుకోవచ్చు. కొత్త రాష్ట్రాలను ఏర్పాటుచేయవచ్చు. ఆర్టికల్ 2 ఏ ద్వారా భారతదేశంలో సిక్కింను ఒక రాష్ట్రంగా చేర్చుకోవడం జరిగింది. ఆర్టికల్ 3లో కొత్త రాష్ట్రాల ఏర్పాటు. రాష్ట్రాల సరిహద్దుల సవరణ చేసే అధికారం పార్లమెంటుది. ఆ అధికారాలు ఇలా ఉంటాయి. ఎ) ఒక రాష్ట్రం నుంచి కొంత ప్రాంతాన్ని విడగొట్టి కొత్త రాష్ట్రంగా ఏర్పాటు చేయడం. రెండు, లేక అంతకన్నా ఎక్కువ రాష్ట్రాలను కలిపి ఒక రాష్ట్రంగా ఏర్పాటు చేయడం. కొన్ని రాష్ట్రాల, ప్రాంతాలను కలిపి రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం. ఒక ప్రాంతాన్ని ఒక రాష్ట్రంతో కలిపి కొత్త రాష్ట్రం ఏర్పాటు చేయడం. బి) ఆర్టికల్ 3లో ఒక రాష్ట్ర భూభాగాన్ని, సరిహద్దులను విస్తరించవచ్చు. సి) ఒక రాష్ట్ర సరిహద్దులను, భూభాగాన్ని తగ్గించవచ్చు. డి) రాష్ట్ర సరిహద్దులను మార్చవచ్చు. ఇ) రాష్ట్రం పేరును మార్చవచ్చు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 4లో రాజ్యాంగంలోని ఆర్టికల్ 2, 3 ప్రకారం చేసిన శాసనాలు మార్పు చేర్పులు రాజ్యాంగ సవరణలుగా లెక్కించబడవు. దేశం అన్నా, రాష్ట్రం అన్నా, ప్రాంతం అన్నా ఏర్పాటు ఆయా భూ భాగాల్లో నివసిస్తున్న ప్రజలను ఒక రాష్ట్రంగా, ఒక పరిపాలన కిందికి తీసుకురావడం, ఒక రాష్ట్రాన్ని విడగొట్టి కొత్త రాష్ట్రం ఏర్పాటుచేయడం. జనాభా నిష్పత్తి మారుతుంది.

# ఆటో డ్రైవర్లపాలిట వరం వాహనమిత్ర అర్హులందరికీ ఆర్థిక సహాయం

- జిల్లాలో 19,209 లబ్దిదార్లు
- నిరుద్యోగ పరిష్కారంలో సీఎం జగన్ చరిత్ర సృష్టించారు
- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి పినిపే విశ్వరూప్



కాకినాడః రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన వై.యస్.ఆర్. వాహన మిత్ర పథకం పేద ఆటో డ్రైవర్లకు వరమని, ప్రజలకు జనగ్ చేసిన వాగ్దానాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. శుక్రవారం కాకినాడ అంబేద్కర్ భవన్ లో వైయస్ఆర్ వాహన మిత్ర ప్రారంభ కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటో, ట్యాక్సీ, క్యాబ్ డ్రైవర్ల సమస్యలను వైయస్ జగన్మోహన్ రెడ్డి తమ పాదయాత్రలో క్షేత్ర స్థాయిలో పరిశీలించిన మేరకు తాను చేసిన వాగ్దానాన్ని నెరవేర్చడం కోసం కేవలం 4 నెలల కాలంలోనే ఆటో డ్రైవర్లకు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. ఈ పథకం క్రింద రాజకీయ,కుల,మత ప్రాంతీయ భేదాలు లేకుండా అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందిస్తున్నామన్నారు. పూర్తి పారదర్శకతతో అమలు చేసే ఈ కార్యక్రమాన్ని అర్హులెవరైనా మిగిలి ఉంటే సంబంధిత రవాణాధికారిని సంప్రదించి, ఆర్థిక సహాయం పొందవచ్చునన్నారు. ఆటో రంగంలో ఫైనాన్సియర్ల చేతుల్లో నలిగిపోతున్న ఆటోడ్రైవర్లు తాము సొంతంగా ఆటో, ట్యాక్సీ కలిగిన వాహనాలకు బీమా మరియు ట్యాక్సులు చెల్లించలేని వారికి ఈ పథకం అసరాగా ఉంటుందని మంత్రి తెలిపారు . అదే విధంగా అక్టోబర్ 15వ తేదీ నుండి అమలు చేయనున్న వైయస్ఆర్ రైతు భరోసా కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం 2,500 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయింపులు చేసిందన్నారు. రాష్ట్రంలో కౌలు రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పనలో రాష్ట్రం చరిత్ర సృష్టించిందన్నారు. కేవలం 4 నెలల కాలంలో 4 లక్షల మందికి ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. మాట ఇచ్చిన దానిని నెరవెర్చడమే పని గా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, అందులో భాగంగానే వైయస్ఆర్ వాహన మిత్ర ఆర్థిక సహాయం అందిస్తుందని, ఈ సహాయాన్ని ఆటో డ్రైవర్లు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్థానిక శాసన సభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పాదయాత్రలో భాగంగా ఏలూరులో జరిగిన సభలో ఆటో డ్రైవర్ల సమస్యలు వివరించడం జరిగిందన్నారు. దీని పై జగన్ స్పందించి ఆటో డ్రైవర్లకు ఆర్థిక సహాయాన్ని అందించనున్నట్లు ఆనాడు ప్రకటించారన్నారు. కాకినాడ నగరంలో పేదలందరికీ ఇళ్ళ స్థలాలు అందించడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పథకం ద్వారా లబ్దిదారులకు పూర్తి పారదర్శకతతో అమలు చేయడం జరిగిందన్నారు. పేదలైన ఆటో, ట్యాక్సి డ్రైవర్లు ఈ పథకం క్రింద 19,497 మంది దరఖాస్తు చేసుకోగా, 19,209 మంది ఎంపికైయ్యారన్నారు. మిగిలిన వారికి సంబంధిత గ్రామ, వాలంటీర్ల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని కలక్టర్ తెలిపారు. వై.యస్.ఆర్. వాహన మిత్ర ద్వారా ప్రభుత్వం ప్రతి ఏటా ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. నగర మేయర్ సుంకర పావని, శాసన మండలి సభ్యులు చిక్కాల రామచంద్రరావు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల కోసం అమలు చేస్తున్న ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా రోడ్డు రవాణాధికారి సిహెచ్.ప్రతాప్ మాట్లాడుతూ ఈ పథకం లో లబ్దిదారుల ఎంపిక ఎటువంటి మధ్య దళీరీలు లేకుండాపూర్తి పారదర్శకతతో చేపట్టామన్నారు. ఆటో డ్రైవనర్లు తమ వాహనాలను పూర్తిగా కండీషన్ లో ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు ఆర్థిక సహాయాన్ని మంత్రి పినిపే విశ్వరూప్, ఎంఎల్ఏ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, కలక్టర్ డి.మురళీధర్ రెడ్డిలు అందించారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు లంకే హేమలత, రవాణాధికారి నర్సింహారావు, తహశిల్దార్ జి.కే.టాగూర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, పెద్ద ఎత్తున అటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# నేటి నుండి రంగసాయి థియేటర్ ఫెస్టివల్



విశాఖపట్నం : తెలుగు నాటకరంగ చరిత్రలో నూతన అధ్యాయాన్ని సృష్టించేందుకు విశాఖ నగరంలో పేరొందిన రంగ సాయి నాటక సంఘం ఆధ్వర్యంలో నాటికల ప్రదర్శనల థియేటర్ ఫెస్టివల్ను నిర్వహించనున్నట్లు రంగ సాయి నాటక సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బాదంగీర్ సాయి తెలిపారు. విజేఎఫ్ ప్రెస్ క్లబ్లో కార్యక్రమ ప్రచార పోస్టర్ ను ప్రముఖ సినీ దర్శకులు, చాయాగ్రహకులు ఎం.వి.రఘు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాదం గీర్ సాయి మాట్లాడుతూ ఈ ప్రదర్శనలు ఈ నెల 5వ తేదిన సాయంత్రం 5 నుంచి 10 రాత్రి గంటల వరకు మద్దిలపాలెంలో ఉన్న కళాభారతి ఆడిటోరియం వేదికగా 5 గంటలపాటు నిరంతరంగా 4 నాటిక ప్రదర్శనలు ప్రదర్శించనున్నామన్నారు. కొలకలూరుకు చెందిన శ్రీ సాయి ఆర్ట్స్, విశాఖపట్నం తెలుగు కళా సమితి సంయుక్త సారథ్యంలో ఈ నాటక ప్రదర్శనలు నిర్వహిస్తామని తెలిపారు. పి.వి. భవాని ప్రసాద్ రచనలో గోవారాజు విజయ్ దర్శకత్వంలో ఐదో తేదీ సాయంత్రం 5 గంటలకు శ్రీకారం అనే నాటికను మొదటి ప్రదర్శనగా ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. రెండో ప్రదర్శనగా 6.20 గంటలకు శ్రీ భారతుల రామకృష్ణ రచన లో రూపొందిన కుక్క పిల్ల నాటిక ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. మూడో ప్రదర్శనగా 7.30 గంటలకు భారతుల రామకృష్ణ రచనలో తలుపులు తెరిచే ఉన్నాయి అనే నాటిక ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. నాలుగో ప్రదర్శనగా 8. 50 కు కె.వి.బలరామమూర్తి రచనలో గోపరాజు విజయ్ దర్శకత్వంలో అటకెక్కింది నాటిక ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఈ నాటికల ప్రదర్శన కోసం 100, 200, 400 రూపాయల డోనర్ పాసులు జారీ చేస్తున్నామని, మిగతా వివరాలకు 9440458458 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని బాదంగీర్ సాయి కోరారు. ప్రముఖ సినీ దర్శకులు, చాయాగ్రహకులు ఎం.వి.రఘు మాట్లాడుతూ విశాఖలో నాటక రంగాభివృద్ధి కి కృషి చేస్తున్న బాదం గీర్ సాయి అభినందనీయుడని అన్నారు. ప్రతీ ఏడాది ఎన్నో నాటకాలను ప్రదర్శిస్తూ నాటకాన్ని బ్రతిస్తున్నారని చెప్పారు. ప్రసిద్ధ నాటకాలను,పలువురి ప్రశంశలు అందుకున్న నాటకాలను విశాఖ ప్రజలకు చూపిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సారి కళాభారతిలో నాలుగు సాంఘిక నాటికలు ఒకే చేసి ప్రదర్శిస్తూ రికార్డు సృష్టిస్తున్నారని చెప్పారు. ప్రజలు తప్పకుండా ఈ నాటకాలను వీక్షించాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్టిస్ట్ అడ్డా ప్రతినిధి వినోద్, తెలుగు కళాసమితి ప్రతినిధి వై.ఎస్.కె. ఎన్. స్వామి, చినబాబు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవిని దర్శించుకున్న అదీప్



పరవాడ : మండలకేంద్రమైన పరవాడలోగల బొంకులదిబ్బయూత్ అద్వర్యంలో నిర్వహించబడిన దుర్గాదేవిని శుక్రవారము పెందుర్తిశాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ దర్శించికోని అమ్మవారికి ప్రత్యేక పూజలు చెసారు. అనంతరము మద్యహ్నాం బారీ అన్నసమారాదన్ను ఏర్పాటు చేసారు. ఈ అన్న సమారాధనను పెందుర్తి శాసన సభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ ,వైసిపి రాష్ట సిఇసి సభ్యులు పైల శ్రీనువాసు రావు,పరవాడ సిఐ రఘువీర్ విష్ణు ముఖ్యఅతిథిలుగా హజరై వీళ్ళు చేతులుమీదగా ప్రారంభించారు. ఈ అన్న సమారధనకు ప్రజలు వద్దనుండి విశేష స్పందన లభించింది. గ్రామంలోగల ప్రజలందరూ అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రదాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, మండల పార్టీ ప్రెసిడెంట్ సిరపురపు అప్పలనాయుడు, ఎఫ్ సి ఐ మెంబర్ పైల సన్యాశిరాజు, పైల పోతినాయుడు, రొంగలి కారునాయుడు , బండారు రామారావు పైల హరేష్ , గెడ్డం ఉమ,పైల అప్పలనాయుడు,పైల నరేష్ తథితర్లు పోల్గోన్నారు.



# బాలల సంరక్షణ కేంద్రం పిల్లలకు అల్పాహారం మరియు భోజనము ఏర్పాటు



భీమునిపట్నం : స్థానిక కుటుంబం ఛారిటబుల్ ట్రస్టు బాలల సంరక్షణ కేంద్రం లో. హాసిని ఎస్టేట్ కన్స్ట్రక్షన్ అధినేత లైన్. ఎ. వి. వర్మరాజు. కుమార్తె హాసిని పుట్టిన రోజు సందర్భంగా మన కుటుంబం ఛారిటబుల్ ట్రస్టు బాలల సంరక్షణ కేంద్రం పిల్లలకు అల్పాహారం మరియు భోజనము ఏర్పాటు చేసినందుకు వుయ్ కేర్ యు మరియు హెల్పింగ్ హేండ్స్ తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఈ రోజు హాసిని ఎస్టేట్ కన్స్ట్రక్షన్ అధినేత లైన్. ఎ. వి. వర్మరాజు, కుమార్తె హాసిని వుయ్ కేర్ యు ఇన్ ఛార్జ్ వెం పాడ శ్రీనివాస రెడ్డి ,ఛారిటబుల్ ట్రస్టు బాలల సంరక్షణ కేంద్రం పిల్లలు పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్ న్యాయవాదుల క్రికెట్ టీం కి నాయకుడిగా భీమిలి న్యాయవ్యాది సిహెచ్ సతీష్

భీమునిపట్నం : భీమిలి బార్ అసోసియేషన్ సభ్యు డైన సిహెచ్ సతీష్ ఆంధ్ర ప్రదేశ్ న్యాయవాదుల క్రికెట్ టీం కి నాయకుడిగా ఎంపికయ్యాడు ఈ నెల 6 నుంచి 13 వరకు నాయకుల అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలకు సతీష్ ఎంపిక కావడంపై భీమునిపట్నం బార్ అసోసియేషన్ అభినదించారు.

# నిరుపేదలకు దుప్పట్లు, రగ్గులు పంపిణి



భీమునిపట్నం: ప్రార్దించే పెదవుల కన్నా, సహాయం చేసే చేతులు మిన్న. అనే మార్గాన్ని అనుసరించిన మదర్ థెరీసా మాటలను గుర్తుకు తెచ్చుకుంటూ అరకులోయ ప్రాంతంలోని నిరుపేదలకు సహాయం అందించే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు భీమిలి ఆంధ్ర బాప్టిస్ట్ చర్చి అధ్యక్షుడు కె.యస్.యమ్ సుధాకర్ అన్నారు.

సామాజిక సేవా కార్యక్రమం లో భాగంగా అరకు వేలీ ప్రాంతాల్లో ఉన్న నిరుపేదలకు సుమారు రెండు లక్షల విలువైన దుప్పట్లు, రగ్గులు, స్టీలు కంచాలు, గొడుగులు, బియ్యం. మరియు పాఠశాల విద్యార్ధులకు అవసరమైన పుస్తక సామాగ్రిని పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

ఇందులోభాగంగా శుక్రవారం సుమారు వంద మంది సంఘ సభ్యులతో కలసి అరకు వేలి వెళ్లినట్లు ఆయన తెలిపారు. 4, 5 తేదీలలో నిరుపేద గిరి జనులకు పంపిణీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బాప్టిస్ట్ సంఘం కార్యదర్శి యన్. రవికుమార్, డీకన్ బోర్డు చైర్మన్ మోహన్ కుమార్, కోశాధికారి పి.యస్.చందు, జాయింట్ సెక్రటరీ విలియమ్ కేరి,జాయింట్ ట్రెజరర్ సురేష్ బాబు, వైస్ ప్రెసిడెంట్ విజయమ్మ రోనాల్డ్, సంఘ పెద్దలు యేసుదాసు,డానియల్, ఆండ్రూస్, శ్రీదేవి రమణ, అంబటి శామ్యూల్, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎక్సైజ్ పాలసీ విధానాన్ని రద్దు చేయాలి



భీమునిపట్నం: స్థానిక టిడిపి కార్యాలయంలో జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు కురిమిన. లీలావతి ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ నూతన ఎక్సైజ్ పాలసీ విధానంపై ఆమె మాట్లాడుతూ నూతన ఎక్సైజ్ పాలసీ వైసీపీ నాయకులకు వరప్రదాయిని గా మారిందని, వైసీపీ నేతలే షాపు అద్దెలు నిర్ణయించి ప్రభుత్వ ఖజానాకు కన్నం వేస్తున్నారని తెలిపారు , కడప జిల్లా మినహా మిగిలిన 12 జిల్లాలు పొరుగు రాష్ట్రాలతో సరిహద్దులు కలిగి ఉన్నాయని ఈ ప్రాంతాలకు ఇతర రాష్ట్రాల నుంచి అక్రమ మద్యం దిగుమతి జరిగితే రాష్ట్ర ఖజానాకు తీవ్ర నష్టం జరగడం వాస్తవం కాదా అని ఆమె ప్రశ్నించారు. గుంటూరు జిల్లా అచ్చంపేట మండలం వేల్పూరు లో మద్యం షాపు వద్దంటూ ఆందోళన చేసిన వారిని పోలీసులు ఈడ్చి పడేశారని తెలిపారు టిడిపి ప్రభుత్వం లో ఒక మద్యం దుకాణం ద్వారా ప్రత్యక్షంగా పదిమందికి పరోక్షంగా పదిమందికి ఉపాధి లభించదని.అదే వైసిపి ప్రభుత్వం తీసుకున్న కొత్త పాలసీకి ముగ్గురికి మాత్రమే ఉపాధి కల్పిస్తున్నారని. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన అస్తవ్యస్త ఎక్సైజ్ పాలసీ తో నాటుసారా గుడుంబా వంటి అమ్మకాలు మరింతగా పెరిగే అవకాశం ఉందని , తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసిన పటిష్టమైన వ్యవస్థ ను వైసీపీ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని ఆమె తెలిపారు. వైసీపీ ప్రభుత్వం ప్రకటించిన మద్యం పాలసీ ప్రచారానికి మాత్రమే పనికొచ్చేది గా ఉందని మంచి పని చేయడానికి ఎంత మాత్రం పనికి రాదని అన్నారు . తెలుగుదేశం పార్టీ సారా రహిత రాష్ట్రంగా ఏపీ ని తయారు చేస్తే వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో సారా ఏరులై పారే విధంగా ప్రోత్సహిస్తోందని తెలిపారు. ఈనూతన ఎక్సైజ్ పాలసీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి మహిళా సభ్యులు జి. అరుణ బి. రమణమ్మ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆస్తిపన్నులు ప్రాంతం పేర్లు తప్పుగా ఉంటే ఈనెల 7వతేదీలోపు మార్చుకోవాలి

భీమునిపట్నం: భీమునిపట్నం జోనల్ పరిధిలో ఆస్తిపన్నులు చెల్లింపు దారులకు ప్రాంతం పేర్లు తప్పుగా ఉన్నట్లయితే వెంటనే మార్చుకోవాలని భీమునిపట్నం జోనల్ కమీషనర్ సి.హెచ్ గోవిందరావు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ భీమిలి జోనల్ పరిధిలో ఆస్తిపన్నులు చెల్లింపు దారులకు జారీ చేయుచున్న డిమాండ్ నోటీస్ లలో లొకాలిటీ పేర్లు తప్పుగా ఉన్నట్లయిన ఈనెల 7వ తేదీ లోపు సంభందిత వివరాలు జోనల్ కార్యాలయం రెవిన్యూ విభాగం నందు ఇవ్వాలని తెలిపారు.

7వ తేదీ తరువాత వచ్చిన ధరఖాస్తులు పరిశీలించవనీ కమీషనర్ తెలిపారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను క్లాసిఫైడ్స్ Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004



దేవీ నవరాత్రులలో భాగంగా శుక్రవారం 20వ వార్డు రావి దుర్గా గణపతి షణ్ముఖ ప్రసన్న ఆంజనేయ ఆటోస్టాండ్ కలెక్టర్ ఆఫీస్ జంక్షన్ వారి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి యువజన విభాగం, 20వ వార్డు ఎక్స్ ప్రెసిడెంట్ మన్యాల శ్రీనివాస్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూకాంబికా అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే అనిత



అనకాపల్లి : నూకాంబిక అమ్మవారిని పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత శుక్రవారం దర్శించుకన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంఘా ఆమె ఆలయానికి విచ్చేసారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. మళ్ల సురేంద్ర, స్వాగతం పలికారు. అనంతరం జరిగిన ఉంజల్ సేవలో పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకున్నారు.అనంతరం ఆలయ అధికారులు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## నర్సాపురం గ్రామాభివృద్ధికి కృషి ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



చోడవరం ఇందిరా పార్కు వద్ద ఆర్వో ప్లాంట్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

చోడవరం : మండలంలోని నర్సాపురం గ్రామానికి అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించి గ్రామ అభివృద్ధికి తనవంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. గ్రామంలో ఎమ్మెల్యే అభినందన సభను స్థానిక నాయకులు దొడ్డి హనుమంతరావు ఆధ్వర్యలోశుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీనాయకులు పల్లానరసింగరావు, బొడ్డేడ సూర్యనారాయణ, సిమ్మునాయుడు, శరగడం నాగేశ్వరరావు, సూరిశెట్టి నాగదుర్గ గోవింద, దాడి వెంకట అప్పారావు, మొల్లి సోమునాయుడు తదితరులు పాల్గొన్నారు.

**చోడవరంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆర్వో ప్లాంట్ ప్రారంభం:**

పట్టణంలోని ఇందిరాపార్కు ఆవరణలో సుమారు 2 లక్షలతో నిర్మాణం చేపట్టిన ఆర్వో ప్లాంటును ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ప్రారంభించారు. ఎం.డివో దుర్గాశ్యామ్ సుందర్, ఈవోపిఆర్డి చైతన్య, వై.సిపి పట్టణశాఖ అధ్యక్షులు పుల్లేటి వెంకటరావు, పిన బోయిన అప్పారావు యాదవ్,ఓరుగంటి నెహ్రు,స్థానిక నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంకుపాలెంలో శాకాంబరీదేవి అలంకరణలో దుర్గాదేవి అమ్మవారికి సామూహిక కుంకుమ పూజలు



చోడవరం : దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చోడవరం పట్టణశివారు అంకుపాలెం గ్రామంలో దుర్గాదేవి అమ్మవారిని శాకాంబరీ దేవిగా విశేష అలంకరణ నిర్వహించి, సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు యనమండ్ర కోటి పంతులు ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్య క్రమంలో స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వ హించారు.

# ఉపాధి హామీ పథకం పనులకు ముందస్తు ప్రణాళికలు

## టీఓ బూరు సింహాచలం



భీంపోలు గ్రామ పంచాయతీ గ్రామసభకు హాజరైన ప్రజలు, అధికారులు

అనంతగిరి : అనంతగిరి మండ లంలో గల భీమపోలు, టోకురు, గరుగుబిల్లి లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు, నిమిత్తం గ్రామ సభలు నిర్వహించడం జరిగింది. భీంపోలు, పంచాయతీ కార్యా లయం వద్ద శుక్రవారం మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గురించి గ్రామ సభ నిర్వహించడం జరిగింది ఈ సభలో టిఓ.బూరు సింహాచలం మాట్లా డుతూ ముందస్తు ప్రణాళి కతో ప్రభుత్వం ముందు కు వెలుతుందని ఇదివరకు ఏ సంవ త్సరమునకు ఆ సంవత్సరము ఉపాధి హామీ పనుల నిమిత్తం గ్రామసభ నిర్వహించి తీర్మానం చేయడం జరిగేదని కానీ ఇప్పుడు అలా కాకుండా ఒకసారి తీర్మానం చేసి మూడు సంవత్స రాలకు సరిపడా పనులు తెలపాలని భూమి చదును చేయడం కాలువలు తీసుకోవటం ప్రజలకు ఏ పనులు కావాలన్నా ఆ పనులు గ్రామ సభ ద్వారా తీర్మానం చేయడం జరుగుతుందని, ప్రజలకు అవసరమైన పనులు తెలపాలని, ఆయన తెలపడం జరిగింది పంచాయితీలో గత సంవత్సరం లో 1076 మంది కూలీలు ఉన్నారని అందులో



ఉపాధి హామీ పథకం పనులు చేసిన వారికి డబ్బులు ఇవ్వలేదని తెలుపుతున్న పల్లి సరస్వతి

912మంది లేబర్ ఉపాధి హామీ పథకం పనులు కోసం పనిచేశారని పంచాయతీలో 13హేబటేషన్స 65 గ్రూపులు కలవని ఆయన తెలిపారు, గ్రామంలో మాజీ సర్పంచ్ శివ శంకర రావు మాట్లాడుతూ గత సంవత్సరం పనులు బాగా జరిగాయని ఈ సవంత్స రం ఇంకా పనులు బాగా జరగా లని, ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు

మాజీ సర్పంచ్ లు, జన్ని చిన్నయ్య,,వీరమల్ల ఈశ్వరరావు, గ్రామస్తులు, శిరగం రాం బాబు, జ్యేష్ట వెంకటరమణ, ఉపాధి హామీ పనులు చేసివెంటనే కూలీలకు డబ్బులు బట్వాడా వేగంగా జరిగే టెంట్లు చూడాలని అధికారులను కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రామ వాలంటీర్లు, వి ఆర్పి లు మూతి బోయినరాజేశ్వరి, సోకెల అరుణ, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో గరుగుబిల్లి టిఓ లు, జన్ని లక్ష్మణరావు, పడిశెట్టి కొండలరావు పాల్గొన్నారు.

## లలితాదేవీ అలంకరణలో రత్నగిరి దేవతలు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో క్షేత్ర రక్షకులుగా ఉన్న శ్రీ వనదుర్గ,కనకదుర్గమ్మ అమ్మవార్లు దసరా మహెూత్స వాలలో భాగంగా ఆరవ రోజు శుక్రవారం లలితా దేవి అలంకారములో భక్తులకు దర్శనము ఇచ్చారు.ఈ సందర్భంగా భక్తులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవార్లను దర్శించి తీర్ధ, ప్రసాదములు స్వీకరించారు.

## స్కంధమాత అవతారంలో కన్యకాపరమేశ్వరి



విశాఖపట్నం : కురుపాం మార్కెట్ ప్రాంతంలో గల శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో శరన్నవ రాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో ఆరవరోజు శుక్రవారం అమ్మవారు స్కంధమాత అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో తెల్లవారు జామున మూడు గంటలకు మూలవిరాట్‌కు విశేష క్షీరాభిషేకం, విశేష కుంకుమార్చన చేసిన తర్వాత అమ్మవారికి స్వర్ణ పుష్ప నివేదన గావించి, అమ్మవారిని స్కంధమాత రూపంలో ప్రత్యేకంగా వివిధ రకాల పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం దేవాలయ మహిళా విభాగం సభ్యులు చండీ పారాయణం, లలితా పారాయణం, బాల త్రిపుర సుందరి జపం, దేవీ భాగవత పారాయణం, సామూహికంగా పఠించారు. ఆలయ ప్రాంగణంలో హోమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆర్‌బిబి కుమార్‌శర్మ నేతృత్వంలో 200మంది మహిళలలచే వైభవలక్ష్మి పూజలు నిర్వహించినట్లు దేవస్థాన సంఘం అధ్యక్ష కార్యదర్శులు పెనుగొండ వెంకట చంద్రశేఖర్, దోమా వెంకట బాలాజీ కుమార్ తెలిపారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భక్తులందరికీ అన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలూరు సూర్యనారాయణ, మద్ది జగన్‌మోహన రావు, అడ్డగళ్ళ సునీతాదేవి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి కృషి : ప్రభుత్వ విప్ బూడి

దేవరాపల్లి : నియోజకవర్గ అభివృద్ధికి తప్పక కృషి చేస్తానని ప్రభుత్వ విప్ మాడుగుల నియోజకవర్గ ఎమ్మెల్యే బూడి ముత్యాల నాయుడు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రోజు వారి సంత వద్ద ఖాళీ ప్రదేశంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థల పరిశీలన చేసి భవన నిర్మాణానికి కావలసిన వివరాలను మండల ఇంజనీర్ కె. ఉమామహేశ్వరరావు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి పార్లమెంట్ నిధుల నుంచి 5 లక్షల రూపాయలు అలాగే ఎన్టిపిసి నిధుల నుంచి 20 లక్షల రూపాయల నిధులతో ఈ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణాన్ని పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు .భవన నిర్మాణ పనులు ఎటువంటి లోపాలు లేకుండా చక్రం అయినటువంటి రీతిలో భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కర్ రావు, మండల వైయస్ఆర్ సీపీ యువజన విభాగం అధ్యక్షులు బూరె బాబురావు, దీవీ శంకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అరకులోయలో ఫుడ్ కమిటీ పర్యటన



అరకులోయ : అరకు మండలంలో రాష్ట్ర పుడ్ కమిటీ సభ్యులు ఎల్.బి.వెంకటరావు గురువారం పర్యటించారు. పర్యటన భాగంగా ముందుగా కొత్తబల్లుగుడ అంగన్వాడి కేంద్రన్ని సందర్శించి పిల్లలకు పౌష్టిక ఆహారం ఎలా అందిస్తున్నారో అని పరిశీలించారు.అనంతరం అరకులోయ ఐ.సి.డి.ఎస్ కార్యా లయాన్ని పరిశీలించి యండపల్లివలసలో గల డి.అర్.డిపో మరియు అంగన్వాడి కేంద్రాన్ని తనీకీ చేసి డిపోల్లో రేషన్ డీలర్లు,సేల్స్ మెన్లు, అవకతవకలకు పాల్పడిన, రేషన్‌దారులకు సక్రమంగా రేషన్ ఇవ్వక పోయిన కఠినంగా చర్యలు తీసుకుంటాం అన్నారు. అలాగే అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలి లేదంటే చర్యలు తీసుకుంటామని అంగన్వాడి కార్యకర్తలకు హెచ్చరించారు. అనంతరం అరకు డిపోలో తనీకీలు చేశారు. ఈ పర్యటనలో సివిల్ సప్లయి డీటీ.చంద్రశేఖర్, డి.ఎమ్. మోహన్ రావు, ఏ.ఎస్.వో.రాజు, అరకులోయ బ్రాంచి మేనేజరు శ్రీనివాస్ రావు, సూపరుడెంట్ గాసి తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో వాహన చోదకులకు ఉచితంగా హెల్మెట్‌ల పంపిణీ



అన్నవరం : తూ.గో.జిల్లా శంఖవరం మండలం అన్నవరం స్థానిక పాత బస్టాండ్ వద్ద లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాహన చోదకులకు ఉచితంగా హెల్మెట్ లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో స్థానిక ఎస్సై మురళీ మోహన్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన విహన చోదకులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రమాదాలు జరగకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించి హెల్మెట్స్ ను లైన్స్ క్లబ్ వారి ఆద్వర్యంలో ఉచితంగా పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు రామలింగేశ్వర రావు, నరహరశెట్టి సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉపాధి కల్పనకు ఉపయుక్త శిక్షణ అందిస్తాం

## వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్ర విశ్వకళాపరిషత్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం, అనుబంధ కళాశాలల విద్యార్థులకు ఉపాధిని కల్పించే దిశగా కృషిచేస్తామని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ సెనేట్ మందిరంలో ఏయూ అనుబంధ కళాశాలల విద్యార్థులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ ఇకపై ఇంజనీరింగ్ విద్యార్థులకు పరీక్షల రోజువిడిచి రోజు నిర్వహిస్తామన్నారు. పరీక్షలు జరిగిన 25 రోజుల్లో ఫలితాలను విడుదల చేస్తామన్నారు. రీ వేల్యుయేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తామన్నారు.విశ్వవిద్యాలయాన్ని విద్యార్థులు స్నేహ పూర్వకంగా ఉండే దిశగా తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు. త్వరలో విద్యార్థులతో వాట్సాప్ గ్రూప్‌లను ఏర్పాటు చేసి, వీటిని వర్సిటీ వీసీ సభ్యునిగా ఉంటారన్నారు. తద్వారా విద్యార్థుల సమస్యను నేరుగా తెలుసుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. వీటిని సత్వరం పరిష్కరించడానికి కృషిచేస్తామన్నారు. విద్యార్థులకు ఉపాధి కల్పనకు ప్రత్యేక చర్యలుచేపట్టడం జరుగుతోందన్నారు. ప్రతీ విద్యార్థి ఉపాధిని సాధించి వర్సిటీ నుంచి వెళ్లే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే తాను స్వయంగా పరీక్షల టైం టేబుల్‌ను సిద్ధం చేసి అందించడం జరిగిందన్నారు. త్వరలో బిటెక్ హానర్స్ కోర్సును ప్రారంభించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, అకడమిక్ డీన్ కె.వెంకట రావు, ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్ రత్నం తదితరులు పాల్గొన్నారు.

# మద్యం కోసం ఎదురుచూపులు...

**- షాప్ వద్ద బారులు తీరిన మందుబాబులు**




దేవరాపల్లి : మందుబాబులం మేము... మందుబాబులం అనే పాటకు నిదర్శనంగా నిలిచారు ఈ మందుబాబులు, రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని నిబంధనలు పెట్టిన, ఎంత సమయం పట్టిన షాప్ తెరిసే వరకు ఇక్కడే ఉంటామని నిరూపించారు, పక్క మందుబాబులు... అసలు విషయం ఎమిటంటే మండలంలోని శుక్రవారం తిమిరం సంత కావడం దసరా పండగ సమీపించడంతో తిమిరం సంత పరిసరాలు కిటకిటలాడాయి.

గతంలో బెల్ట్ షాపులు ఉండడంతో మందుబాబులకు మద్యం అందుబాటులో ఉండేది. ప్రస్తుతం ప్రభుత్వం మారి బెల్ట్ షాపులు ఎత్తివేయ డంతో పాటు ఉన్న వైన్ షాప్ ఉదయం 11 గంటలకు తెర వాలని నిబంధన ఉండడంతో మందుబాబులు ఉపిరి బిగబట్టి షాప్ తెరిసేంత వరకు ఎదురు చూశారు. మద్యం కోసం వందల సంఖ్యలో బారులు తీరిన దృశ్యం అందర్నీ ఆశ్యర్య పరిచింది.

# అక్రమ కట్టడాలు కూల్చివేత



అరకులోయ : అరకు నియోజక వర్గ కేంద్రంలో అక్రమ కట్టడాలు పుట్టగొడుగుల్లా పుట్టుకువస్తున్నాయి ఎక్కడ ప్రభుత్వ స్థలాలు ఉంటే అక్కడ అక్రమ కట్టడాలు పెచ్చుమీరుతున్నాయి అని స్థానికులు అంటున్నారు.పాడేరు సబ్ కలెక్టరు ఆదేశాల మెరకు అరకులోయ పట్టణంలో అక్రమ కట్టడాలు కూల్చివేతకు చర్యలు తీసుకుంటున్నామని రెవిన్యూ అధికారులు రెవిన్యూ ఇనిస్పెక్టర్ మోహన్‌రావు వి.ఆర్వో.కోటేశ్వరరావు అన్నారు. గురువారం అక్రమ కట్టడాలు నిర్మిస్తున్న పరిసర ప్రాంతాలలో పర్యటించి వాటిని పరిశీలించి అక్రమ కట్టడాలు నిర్మి స్తున్న ప్రహరీ గోడను కూల్చివేశారు.ఈ సంద ర్భంగా రెవిన్యూ అధికారులు మాట్లాడుతు ప్రభుత్వ స్థలాలలో నిర్మిస్తున్న గృహాలను, దుకాణా లను ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మిస్తే వాటిని కూల్చి వేసి వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరిం చారు. అలాగే 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజ నేతరులు అక్రమ నిర్మాణాలు చేపడితే అటు వంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కూల్చివేతలో రెవిన్యూ సిబ్బందిలు పాల్గొన్నారు.

# కుక్కలు దాడిలో ఎనిమిది మందికి గాయాలు



దేవరాపల్లి : మండలంలోని నాగయ్యపేట పంచాయితీలో గురు వారం రాత్రి కుక్కలు గ్రామస్తులు పై దాడి చేసిన ఘటనలో ఎనిమిది మందికి గాయాలయ్యాయి. ఎవరు ఉహించని విధంగా ఒకేసారి కుక్కలు విధుల్లో వీర విహారం చేస్తూ ఒకొక రిపై దాడి చేసి గాయపర చడంతో గ్రామస్తులు భయాం దోళనకు గురయ్యారు. ఈ ఘటనలో నాగయ్యపేట, సీతంపేట గ్రామా లకు చెందిన కాయితా మర్ల నాయుడు (45), రావాడ అచ్చుమ్ నాయుడు (55), నంబరూ పుష్ప (12), కుంచం శెట్టి (8), వెలుసురి సాగర్ (31), నంబారు చెల్లమ్మ (60), ఎన్. అప్పల నరసయ్య (65), రావాడ దేముడమ్మ (50)లకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని హుటాహుటిన రాత్రి 10 గంటల సమయంలో దేవరాపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. వీరందరికి వైద్య సిబ్బంది వైద్య సేవలందించారు. ఇదిలా ఉండగా గ్రామాల్లో విచ్చలవిడిగా తిరుగుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కుక్కలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

# వైభవంగా స్వామివారి కల్యాణం





యానాం : భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 17వ బ్రహ్మో త్సవాలు లో భాగంగా శుక్రవారం స్వామివారి కల్యాణాన్ని భక్తుల సమక్షంలో ఆలయ కమిటీ, ఉత్సవ దారులు వైభవంగా జరిపించారు స్థానిక విష్ణాలయం వీధిలో గల వెంకటేశ్వర స్వామి బాల ఆలయంలో గత నెల 30వ తేదీ నుండి ప్రారంభమైన స్వామివారి బ్రహ్మోత్సవాలు తిరుమల తిరుపతి తరహాలో వాడపల్లి గోపాలాచార్యులు శిష్య బృందం చే జరిపించబడు చున్నాయి శుక్రవారం స్వామి వారి కల్యాణం పురస్కరించుకొని పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు సతీమణి ఉదయ లక్ష్మి స్వామివారికి మంచి ముత్యాలు పట్టు పీతాంబరాలు సమర్పించారు అదేవిధంగా పరిపాలన అధికారి శివరాజ్ మీనా సతీమణి స్వామివారికి సువర్ణ యజ్ఞోపవీతం సమర్పించారు అదేవిధంగా మున్సిపల్ కమిషనర్ గౌరి సరోజ,ఎస్పీ డాక్టర్ రచనా సింగ్, సమక్షంలో ఆలయ సముదాయ కమిటీ అధ్యక్షులు కాపగంటి ఉమా శంకర్ సారథ్యంలో ఆలయ అర్చకులు కళ్యా ణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు భక్తుల సమక్షంలో జరిపించిన ఈ కల్యాణానికి అధిక సంఖ్యలో యానాం, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు

ఈ సందర్భంగా తెల్ల వారు జామునుండి ఆలయంలో సుప్రభాత సేవ అయినోత్సవం తదితర కార్యక్రమాలను నిర్వహిం చారు.

ఈ కార్యక్రమంలో గంధం శంకర్ రావు, అకుల నాగేశ్వరరావు, కాదా వెంకటేశ్వరరావు, చిక్కాల నరసింహ మూర్తి ,వంకాయల నర్రేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వనదుర్గమ్మవారి ఆలయంలో చండీ హెూమం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో వనదేవతగా పూజలు అందుకొంటున్న వనదుర్గమ్మవారి గుడిలో శుక్రవారం ఘనంగా చండీ హెూమం నిర్వహించారు. ఉదయం 9గం.లకు విఘ్నేశ్వరుని పూజా,పుణ్యవచనం అమ్మవారికి మూల, మంత్ర జపములు చండీ సప్తపతి పారా యణములు నిర్వహించారు. 11గం.లకు పూర్ణహుతి గావించారు. పూజా కార్య క్రమాలు చల్లపల్లి. ప్రసాద్ శర్మ, కొంపెల్ల మూర్తి, కుచిబోట్ల ప్రసాద్ మరియు వేద పండితులు, అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో వీ.త్రినాథరావు, ఏసి రమేష్‌బాబు, ఏఈవో ప్రసాద్, సూపరిం టెండెంట్ అనకాపల్లి ప్రసాద్, టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి లక్ష్మీనారాయణ మరియు ఆలయ సిబ్బంది,గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. వేదపండితుల వేదాశీస్సులు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్ల పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు



పెద్దాపురం ఆర్డీవో కార్యాలయంలో తుని రూరల్,రంగంపేట, పిఠాపురం, సామర్లకోట అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లకు సంబంధించిన పోస్టుల భర్తీకి 91 మంది ఇంటర్వ్యూలకు హాజరైనట్లు రెవిన్యూ డివిజనల్ అధికారి ఎస్.మల్లిబాబు తెలిపారు. శుక్రవారం ఆర్డీఓ కార్యాలయంలో తుని రూరల్, రంగంపేట, పిఠాపురం,సామర్లకోట అర్బన్ కు చెందిన 7టీచర్ మరియు 26 హెల్పర్ పోస్టులకు ఐసిడిఎస్ పీడి డి.సుఖ జీవన్ బాబుతో కలిసి ఆర్డీవో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ విలేకరులతో మాట్లా డుతూ శుక్రవారం తుని రూరల్, రంగంపేట, పిఠాపురం, సామర్లకోట అర్బన్‌కు సంబం ధించిన ఐసిడిఎస్ ప్రాజెక్టు పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహిం చడం జరిగిందని తెలిపారు.వీటిలో రంగంపేట ప్రాజెక్టు పరిధిలో 12 పోస్టులకు గాను 45 దరఖాస్తులు రాగా 45 మంది హాజ రయ్యారని, తుని రూరల్ కు సంబంధించి 18 పోస్టులకు 32 దరఖాస్తులు రాగా 32 మంది,అలాగే పిఠాపురం పరిధిలో 2పోస్టులకు 12 దరఖాస్తులకు 12మంది,సామర్లకోట అర్బన్ సంబంధించి ఒక పోస్టుకు 2 దరఖాస్తులు రాగా 2 హాజరయ్యారని తెలిపారు. ఇంటర్వ్యూలు పూర్తి చేసిన తర్వాత ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాన్ని అందజేయడం జరుగుతుందని ఆర్డిఓ తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగంపేట,తుని రూరల్, పిఠాపురం,సామర్లకోట అర్బన్ సీడీపీవోలు లక్ష్మీ,పద్మావతి, జెస్సి ఫ్లోరెన్స్, ప్రభుత్వ వైద్య అధికారిని డాక్టర్ సుదీప్తి,తదితరులు పాల్గొన్నారు.

# జుత్తాడలో అలరిస్తున్న రాష్ట్రస్థాయి నాటిక పోటీలు



శుక్రవారం రాత్రి ప్రదర్శించిన మిధునం నాటికలో ఒక సన్నివేశం

చోడవరం : దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని జుత్తాడ గ్రామంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి నాటిక పోటీలు ప్రేక్షకులను ఎంతగానో అలరించడమే కాకుండా ఆలోచింపచేస్తున్నాయి. గురువారం రాత్రి జగతిసాయి క్రియేషన్స్ వెంకన్నపాలెం గ్రామానికి చెందిన స్థానిక కళాకారిణి వై.జగదీశ్వరి స్వీయదర్శకత్వంచే ప్రదర్శించిన మిధునం నాటిక ఎంతగానో ఆకట్టుకుంది. ప్రస్తుత సమాజంలో భార్యతోడులేక వృద్ధాప్యంలో భర్తపడే కష్టాలు, తల్లిదండ్రులు పిల్లల మధ్య ఉండాల్సిన ఆప్యాయతా అనురాగాలు, స్వార్థ బుద్ధితో తల్లిదండ్రులను నిర్ల క్ష్యం చేస్తున్న పిల్లలకు కనువిప్పు కలిగించే విధంగా భువనేశ్వర ప్రసాద్, మాధవరావు, దామోదరం,భాగ్యం, రవళి పాత్రలలలో నటీనటులు తమ ప్రదర్శనతో ప్రేక్షకులను మెప్పించారు.పి.రాజు సంగీతం, డి.శివాజీ ఆహార్యం పాత్రలకు తగినట్టుగా మలిచిన తీరు ఆకట్టుకుంది. అనంతరం క్రాంతి ఆర్ట్స థియేటర్సు నెల్లూరు వారిచే ప్రదర్శించిన కొడుకు నాటిక ప్రదర్శన అలరించింది. తల్లిదండ్రులను కొడుకులు నిరాదరణకు గురిచేసిన, వారిని ఆదరించేందుకు బిడ్డలే కానక్కరలేదు, మంచి మనస్సున్న పరాయివారు ఆదరించి అక్కున చేర్చుకుని నలు గురికి ఆద ర్శంగా నిలచినవారు ఉంటారనే ఇతి వృత్తంతో కథను తీర్చి దిద్దారు. సినిమాలు, సీరియల్స్‌కు అలవాటుపడ్డ సగటు ప్రేక్షకు లను సమాజానికి మంచి సందేశం ఇస్తున్న ఈ నాటిక ప్రదర్శనలను తిలకించేందుకు స్థానికులతో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రేక్షకులు తరలివస్తున్నారు.దుర్గాదేవి కమిటీ, ఉత్సవ కమిటీ ఛైర్మన్ పీలావెంకట గణేష్, సభ్యుల ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి నాటికలు శుక్రవారం రాత్రి బొమ్మ సముద్రం, తలుపులు తెరచే ఉన్నాయి నాటికలు ప్రదర్శించగా శనివారం రాత్రి పున్నామ స్వర్గం నాటికతో ముగియనున్నాయి.

## సీపీఎం నాయకులు ఫిర్యాదు మేరకు

## వేంగడ పంచాయతీ స్వచ్ఛ భారత్ మరుగుదొడ్లపై ఎంపీడీవో రవికుమార్ విచారణ



అనంతగిరి : సిపిఎం పార్టీ నాయకులు ఫిర్యాదు మేరకు వివిధ పత్రికల్లో వచ్చిన కథనాల మేరకు వెంగడ పంచాయతీ స్వచ్ఛభారత్ మరుగుదొడ్లను అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏవివి కుమార్ విచారణ చేపట్టారు పంచాయతీ మెట్టు వలస, గద్య వలస వేంగడ, డొంకాపుట్ వేటగాడు గ్రామాలలో లబ్ధిదారులతో విచారణ చేపట్టారు. వారు ఎంపీడీవో మాట్లాడుతూ వేంగడలో 7 ఏడు,డొంకాపుట్, లో 10 మెట్టు వలస,లో 2 పునాది లేకుండా నే బిల్లులు మార్చుకున్నారని వారు తెలిపారు 360 మరుగుదొడ్ల సెప్టిక్ ట్యాంకులు, తలుపులు లేవని స్వయంగా ఎంపీడీవో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, కుమార్ మాట్లాడుతూ వెంగడ పంచా యతీలో మరుగుదొడ్ల గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి కాంట్రాక్టు చేసి పూర్తి చేయలేదని సిపిఎం పార్టీ ఫిర్యాదు పై అధికారుల ఆదేశాల మేరకు విచారణ చేసి నివేదిక అందజేస్తామన్నారు. తదుపరి చర్యలు. పై ఉన్నతా ధికారులకు అందిస్తామని, తదు పరి చర్యలు ఉన్నతా ధికారులు తీసుకుంటారని వారు తెలిపారు ఈ కార్య క్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మాజీ సర్పంచ్ కొండలరావు సింహాద్రి లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మారుతి స్టోన్ క్రషర్ ఏర్పాటుకు రెడ్ సిగ్నల్



అనకాపల్లి : మండలంలోని మార్టూరు గ్రామ సమీపంలో మారుతిస్టోన్ క్రషర్ ఏర్పాటుకు అధికారులు తాత్కాలికంగా రెడ్ సిగ్నల్ ఇచ్చారు సచివాలయం ఏర్పాటు క్రమంలో శుక్రవారం గ్రామంలో జరిగిన గ్రామ సభలో పలువురు క్రషర్ ఏర్పాటును తీవ్రంగా ఖండించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇస్తే ఊరుకునేది లేదన్నారు. గ్రామ మాజీ వార్డు సభ్యులు కొల్లి అప్పారావు మాట్లాడుతూ మునుపు 72 హెచ్. పీ క్రషర్ ఉన్నప్పుడే తీవ్రమైన శబ్ద కాలుష్యం ఉండేదని తెలిపారు. ఆ సమయంలో అనేక ఆందోళనలు చేపట్టగా దానిని మూయించి వేశారన్నారు. ఇప్పుడు ఏకంగా 480 హెచ్. పీ కెపాసిటీ గల క్రషర్ ను ఏర్పాటు చేస్తున్నారని, తద్వారా గ్రామంలో భయానక పరిస్థితి నెలకొం టుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పొల్యూషన్ బోర్డుకు జిల్లా కలెక్టర్ కు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. స్టోన్ క్రషర్ దగ్గరలోగల సాయి రాం కోలనీ, ఎస్సీకోలనీ, బీసీ కోలనీ వాసులు ససేమేరా స్టోన్ క్రషర్ ఏర్పాటుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇవ్వకూడదని పట్టు బట్టారు. ఈ క్రషర్ ప్రారంభమైతే గ్రామం ఖాళీ చేసి వెళ్లిపోవాల్సిందేనని వాపోయారు. అందుకే క్రషర్‌ను వ్యతిరేకిస్తున్నామని అధికారులు అనుమతి ఇస్తే న్యాయ పోరాటానికి సిద్ధంగాఉన్నామని అన్నారు. దీంతో చేసేది లేక అధికారులు స్పందించి తమ ఆధ్వర్యంలో ఎలాంటి అనుమతులు మంజూరు చేసే ప్రసక్తి లేదన్నారు. పంచాయతీ పాలకవర్గం ఏర్పాటయ్యాక విషయం వారు చూసుకుంటారని స్పష్టం చేయడంతో గ్రామస్తులు శాంతించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ సలాది చంద్రావతి, మాజీ సర్పంచ్ కరణం శ్రీనివాసరావు, కరణం సోమునాయుడు, కరణం వెంకటరమణ, ఇమంది శ్రీనివాసరావు, అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో

# ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పౌష్టికాహార ర్యాలీ

యానాం : స్థానిక దరియాల తిప్ప గ్రామంలో గురువారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ సాయి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పౌష్టికాహార ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని ఎన్ ఎస్ ఎస్ రీజనల్ కోఆర్డినేటర్ చింతపల్లి కృష్ణ సుధాకర్, శ్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి చింత రామజోగి ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌష్టికాహారం వలననే ఆరోగ్యం అని అలాంటి పోషకాహారం ఉన్న పాలు, గుడ్లు, ఆకు కూరలు ,కూరగాయలు ,పండ్లు వంటివి ప్రతి దినము ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారు అన్నారు .అటువంటి ఆహారాన్ని విద్యార్థులకు ఆహారం ఇవ్వాలన్నారు. అనంతరం ఈ ర్యాలీ గ్రామ వీధుల మీదుగా సాగింది. ఈ ర్యాలీ లో విద్యార్థులు ఇంటింటికి వెళ్లి పోషకాహారం, విద్యుత్ వినియోగం ,జాగర్తలు కొరకు అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ,ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ క్రికెట్ పోటీల్లో కాకినాడ న్యాయవాదులు



కాకినాడ: రాష్ట్రస్థాయిలో జరిగిన న్యాయవాదుల క్రికెట్ పోటీల్లో విశేష ప్రతిభ కనపరిచిన కాకినాడ న్యాయవాదుల బి క్రికెట్ టీమ్‌కు అరుదైన గౌరవం దక్కింది.భారత దేశ వ్యాప్తంగా ఢిల్లీలో జరగనున్న న్యాయవాదుల క్రికెట్ టీంలో ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున ఆడేందుకు కాకినాడ న్యాయవాదులకు అవకాశం దక్కింది.ఈ మేరకు కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటికలపూడి శ్రీనివాసరావు,కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు పెద్దిరెడ్డి భావనారాయణ,బార్ కౌన్సిల్ సభ్యుడు నరహరిశెట్టి రవికృష్ణ తదితరులు క్రికెట్ టీం ను అభినందించారు. ఈ క్రికెట్ టీంలో న్యాయవాదులు సునీల్ కాంత్ అశోక్ కుమార్ ,విజయ నాయుడు ,సాయి కుమార్ తదితరులు ఆంధ్ర జట్టు తరఫున జాతీయ క్రీడలో పాల్గొంటున్నారు. ఈ నెల ఆరవ తేదీ నుంచి 13వ తేదీ వరకు ఈ పోటీలు జరగనున్నాయి.

## పొగాకు నియంత్రణ అమలు పరచాలి: డా.ప్రశాంత్




కాకినాడ: పొగాకు నియంత్రణ కార్యక్రమాన్ని పగడ్బంధీగా అమలు చేయాలని డైరెక్టర్ అఫ్ హెల్త్ ప్రోగ్రాం అధికారి డా. ఈ.ప్రశాంత్ సూచించారు. జాతీయ పొగాకు నియంత్రణ దినోత్సవం సందర్భంగా స్థానిక రోటరీ హాలులో అవగాహన సదస్సు జరిగింది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు వినియోగంతో ప్రపంచ వ్యాప్తంగా సంవత్సరానికి 60లక్షల మంది చనిపోతుంటే ఒక్క భారత దేశంలోనే 10లక్షల మంది చనిపోతున్నారని ముఖ్యంగా పొగను పీల్చడంతో గర్భిణీ స్త్రీలు, పిల్లలు, వ్యాధుల బారిన పడుచున్నారన్నారు.ప్రతీ 6నిమిషాలకు పొగాకు సంబందిత వ్యాధితో ఒకరు మరణిస్తున్నారని పొగాకులో అత్యంత ప్రమాదకరమైన 4వేల రసాయన మిశ్రమాలు,200ల రకాల విష పదార్ధాలు,60 రకాల కేన్సర్‌కు కారణమయ్యే పదార్ధాలు ఉంటాయని తెలిపారు.భారత ప్రభుత్వం పొగాకు నియంత్రణకు ప్రత్యేక చట్టం తీసుకు వచ్చిందని ఈ చట్టంద్వారా భహిరంగ ప్రదేశాలు కార్యాలయాలలో పొగత్రాగడాన్ని నేరంగా పరిగణిస్తారని అలాగే పొగాకు ఉత్పత్తుల ప్రకటనలను నిషేదించాలని తెలిపారు. చట్టాన్ని పగడ్బంధీగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే సందేహాలను నివృతి చేసారు. ఈ కార్యక్రమంలో ఏడిఎంఅండ్ హెచ్‌వో ఆర్.రమేష్.ఔషధ నియంత్రణ అధికారి డి.శ్రీనివాసరావు, ఎంహెచ్‌వో డా.ప్రశాంత్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్. ఉదయభాస్కరరావు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఐ శేఖర్‌బాబు అక్రమ సస్పెషన్ ఎత్తివేయాలి

**ఏపీ మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్ డిమాండ్**



కాకినాడ :రాజమహేంద్ర వరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శేఖర్‌బాబు అక్రమ సస్పెషన్‌ను ఎత్తివేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నక్కా రాజశేఖర్ డిమాండ్ చేసారు.శుక్రవారం స్థానిక శాంతిభవన్‌లో దళిత ఉద్యోగులు, మాలమహానాడు,దళిత సంఘాల నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ రాజమహేంద్ర వరంలో మాజీ ఎంపీ హర్షకుమార్‌ను అరెస్టు చేయడంలో అలసత్వంవహించాడనే నెపంతో శేఖర్‌బాబును సస్పెండ్ చేయడం హేయమైన చర్యఅన్నారు.దీనిపై ఏలూరు రేంజ్ డిఐజికి లేఖ పంపామన్నారు.అలాగే ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేసే మాజీ ఎంపీ హర్షకుమార్‌పై ఉన్న అక్రమ కేసులను ప్రభుత్వం పరిశీలించాలన్నారు.ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డిని కలవనున్నట్లు ఆయన తెలిపారు.వెంటనే ఉన్నతాధికారులు స్పందించి సస్పెండ్‌అయన సిఐ.శేఖర్‌బాబు ను విధులలోనికి తీసుకోవాలని,మాజీ ఎంపీ హర్షకుమార్‌లపై ఉన్న కేసులు రద్దుచేయాలని కోరారు.ఈసమావేశంలో దళితఉద్యోగులసంఘంనాయకులునేలశంకర్ ప్రసాద్,బి.గోవింద్,డి.దుర్గాప్రసాద్,డి.ధర్మ,ఎన్.భాస్కర్,టి.శేఖర్,ఎన్ఎల్ స్వామి,ఎన్.సరోజిని,డి.రమణ,ఎన్.శైలజ,ప్రసాద్,మేరీనా, దళిత సంఘ నాయకులు ,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన 'గట్టి'



కాకినాడ: ప్రముఖ బిల్డర్, తెలుగుదేశం నాయకులు, గూడా డైరెక్టర్ గట్టి సత్యనారాయణ భారతీయ జనతా పార్టీలో చేరారు. శుక్రవారం సాయంత్రం ఆయన స్వగృహంలో పాత్రికేయులతో మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు నచ్చిపార్టీలో సీనియర్ నాయకుడు జె పి నడ్డా సమక్షంలో చేరానని తెలిపారు. రానున్న రోజుల్లో బీజేపీ సుపరిపాలన అందిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేసారు. స్థానిక నాయకత్వంతో కలిసి పని చేస్తానన్నారు.రాష్ట్రంలో ఇసుక కొరత కారణంగా లక్షలాది కార్మికులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇమ్రాన్ ఖాన్‌పై భారత్ ఆగ్రహం

- జిహాద్ సరికాదు
- భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రవీశ్ కుమార్



న్యూఢిల్లీ : పాకిస్థాన్ ప్రధాన మంత్రి ఇమ్రాన్ ఖాన్ తీరును భారత్ తీవ్రంగా తప్పుబట్టింది. జిహాద్ (పవిత్ర యుద్ధం) చేయాలని బహిరంగంగా పిలుపునివ్వడం సరికాదని హితవు పలికింది. భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రవీశ్ కుమార్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఇమ్రాన్ ఖాన్ జిహాద్‌కు పిలుపునివ్వడం సాధారణ విషయం కాదన్నారు. ఇటువంటి ప్రవర్తన ఆయన నిర్వహిస్తున్న పదవి హుందాతనానికి తగినది కాదన్నారు. ఇమ్రాన్ ఖాన్ అమెరికాలో ఐక్యరాజ్య సమితి సాధారణ సభ సమావేశాల్లో పాల్గొన్న అనంతరం స్వదేశానికి తిరిగి వస్తూనే ఆదివారం వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. కశ్మీరీలకు మద్దతుగా నిలిచినవారు జిహాద్ చేస్తున్నారని, ప్రపంచం కశ్మీరీలకు మద్దతివ్వకపోయినప్పటికీ, పాకిస్థాన్ అండగా నిలుస్తుందని అన్నారు. ఇది పవిత్ర యుద్ధం (జిహాద్). అల్లా సంతోషించడం కోసం మేము దీనిని చేస్తున్నాం అని చెప్పారు. ఈ వ్యాఖ్యలపై రవీశ్ కుమార్ స్పందిస్తూ, పాకిస్థాన్ ఓ పొరుగు దేశం వ్యవహరించవలసిన తీరులో నడచుకోవడం లేదన్నారు. ఇది (జిహాద్ పిలుపు) ఆయన (ఇమ్రాన్ ఖాన్) నిర్వహిస్తున్న (ప్రధాన మంత్రి) పదవి హుందాతనానికి తగినది కాదు. పాకిస్థాన్ ఓ పొరుగు దేశం వ్యవహరించవలసిన తీరులో నడచుకోవడం లేదు. జిహాద్ కోసం ఈ విధంగా బహిరంగంగా పిలుపునివ్వడం సాధారణ విషయం కాదు అని పేర్కొన్నారు.

ఇమ్రాన్ ఖాన్ సాధారణ సభలో కూడా రెచ్చగొట్టేవిధంగా, బాధ్యతారహితంగా మాట్లాడారని రవీశ్ కుమార్ పేర్కొన్నారు. అంతర్జాతీయ సంబంధాలను ఎలా నిర్వహించాలో ఆయనకు తెలియదని తాము భావిస్తున్నట్లు చెప్పారు. భారత దేశంపై పవిత్ర యుద్ధానికి ఆయన బహిరంగంగా పిలుపునివ్వడం చాలా తీవ్రమైన విషయమని తెలిపారు. ఇది సాధారణ విషయం కాదన్నారు.

# జగన్ స్వార్థం వల్లే రాష్ట్రం అంధకారమైంది

విజయవాడ: సీఎం జగన్ స్వార్థం వల్లే రాష్ట్రం అంధకారమైందని టీడీపీ నేత కళా వెంకట్రావు ధ్వజమెత్తారు.

సాగర్, శ్రీశైలంలో విద్యుదుత్పత్తి ఉన్నా కోతలు విధిస్తున్నారని, రూ.4లోపే పవన, సౌర విద్యుత్ దొరికే అవకాశం ఉన్నా కమీషన్ల కోసం సమీక్షల పేరుతో కాలయాపన చేస్తున్నారని దుయ్యబట్టారు.

సొంత పవర్ ప్లాంట్ ద్వారా కర్ణాటకకు విద్యుత్ అమ్ముతున్న జగన్.. రాష్ట్రంపై ఎందుకు దృష్టి సారించడం లేదని ఆరోపించారు. పీపీఏల విషయంలో తమపై బురదచల్లే ప్రక్రియ తప్ప విద్యుత్ వ్యవస్థను చక్కదిద్దే ప్రయత్నం చేయడం లేదన్నారు.

ప్రజలకు సమాధానం చెప్పలేకనే సీఎం ఇంటి చుట్టూ 144సెక్షన్ పెట్టుకున్నారని కళా వెంకట్రావు ఎద్దేవాచేశారు.

### మధుసూదన నగర్ దుర్గ గుడిలో ఘనంగా

## సహస్ర కుంకమార్చన, సహస్రపుష్పార్చన పూజలు





విశాఖపట్నం : నగర పరిధి 35వార్డు మదుసూధన నగర్ గ్రామంలో వేంచేసి వున్న శ్రీ లక్ష్మి గణపతి సహిత శ్రీ కనకదుర్గ అమ్మవారి శరన్నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సెప్టెంబర్ 29న ప్రారంభమైన ఉత్సవాలు 8తేది వరకు జరగనున్నాయి. ఉత్సవాలలో బాగంగా శుక్రవారం ఆలయంలో వున్న అమ్మవారి మూలవిరాట్‌కు పంచామృత సుగంధ జలాభిషేకం నిర్వహించారు. మహిళలు పసుపు నీళ్ళు వున్న కలశాలతో ఉరేగింపుగా వచ్చి స్వహస్తాలతో అమ్మవారికి జలాభిషేకం, పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీ మహాలక్ష్మి దేవిగా అందంగా అలకరించారు. ఆలయ అర్చకులు ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో సామూహిక సహస్ర కుంకమ పూజలు నిర్వహించారు. సహస్ర కుంకుమార్చనలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సహస్ర పుష్పార్చన చేసి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు కలిమిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలలో బాగంగా ఐదో తేదిన సామూహిక అక్షరాభ్యాసం , ఆరో తేదిన దుర్గా హోమం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శిరంశెట్టి శంకర్ , గురి ఈశ్వరావు, వానపల్లి వెంకటరావు, గొందేశి కనకరెడ్డి, తుంపాల వెంకటరమణ, తెడ్లపు అప్పారావు, పరవాడ సూర్యనారాయణ, బేతా త్రినాధ్ , కోర్లయ్య, రామసత్యం, లక్ష్మణ్ం గణేష్, ఈశ్వర్, రాజు తదితర్లు పాల్గొన్నారు.

# వైయస్సార్ వాహన మిత్ర ప్రారంభం



కాకినాడ: ఆటోలు, మేక్సీ కాబ్‌లు డ్రైవర్లకు సం॥నికి రూ.10 వేల ఆర్ధిక భరోసా అందించే వైఎస్సార్ వాహన మిత్ర పథకం శుక్రవారం ప్రారంభమయ్యింది.జిల్లా స్థాయి కార్యక్రమంలో భాగంగాకాకినాడ పాత బస్ స్టాండ్ అంబేద్కర్ భవన్‌లో జరిగిన సభలో లబ్ధిదారులైన ఆటో డ్రైవర్లకు ,వైఎస్సార్ వాహన మిత్ర పథకాన్ని వర్తింపచేసారు.కాకినాడసిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి పినిపే విశ్వరూప్ మాట్లాడుతూ వాహన మిత్ర పథకం జిల్లా లోని అర్హులైన లబ్ధిదారులందరికీ వర్తింస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానం నాల్గు నెలలలోనే అమలులోనికి తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన రెడ్డికే దక్కుతుందని పేర్కొన్నారు.వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోలో ఉన్న ప్రతీ హామీ అమలు చేసి కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ అందిస్తామని తెలిపారు.జిల్లాలో 65వేల పైబడి రవాణా ఆటోలు ఉన్నా అత్యధిక భాగం ఒక్కొక్కరి వద్ద 10నుండి 20 వరకు కలిగి ఉన్నారని వైఎస్సార్ వాహన మిత్ర పథకంలో నమోదైన 19,497 ధరఖాస్తులకు గాను నిర్ధేశించిన నిబంధనలకు అనుగుణంగా ఉన్న 19,209ఆటోలకు ఈ పథకం ద్వారా ఏటారూ.10 వేలు ఆర్ధిక భరోసా అందించడం జరుగుతందన్నారు.మద్యవర్తులు,దళారులు లేకుండా నేరుగా లబ్ధిదారుని ఖాతాకే నగదు జమ అవుతుందని తెలిపారు. ఈ పథకాన్ని అరుఃహలందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే ద్వారంపూడి మాట్లాడుతూ పాదయాత్ర సమయంలో ఆటో డ్రైవర్ల బాధలు గుర్తించిన ముఖ్య మంత్రి జగన్ మోహనరెడ్డి ఏటూరులో ఈ పథకాన్ని రూపకల్పన చేసారని , రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకున్నా వామన మిత్ర పథకం అమలు చేయడం జరుగుతందన్నారు.కాకినాడ నగరంలోసుమారు 140 పైచిలుకు ఆటో సంఘాలు ఉన్నాయని వీటన్నింటికీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. అలాగే అర్హులైన ఆటో డ్రైవర్లందరికీ ఉచితంగా ఇళ్ళు నిర్మించి ఇసాక్తమని ప్రకటించారు.జిల్లా కలెక్టర్ మురళీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఆటో డ్రైవవర్లు తమ లైసెన్సుఎక్కడ తీసుకున్నా ఆధార్, తెల్ల రేషన్ కార్డు , ఓటర్ కార్డు స్థానికంగా ఉంటే ఈ పథకం వర్తిస్తుందన్నారు.కార్యక్రంలో ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు,మేయర్ సుంకర పావని ప్రసంగించారు.ఎమ్మెల్యే ద్వారంపూడి ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు.ఉపరవాణా కమీషనర్ సిహెచ్.ప్రతాప్ మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో నమోదు కార్యక్రమం గత నెల 14 నుండి 25 వరకు జరిగిందని, జిల్లాలో 65,500వరకు ప్రయాణికుల రవణా ఆటోలు ఉన్నప్పటికీ 20శాతం ఆటోలు, డ్రైవర్ కం ఓనర్ అందుబాటులో లేక నమోదు చేసుకోలేదని, వివిధ కార్పోరేషన్‌లో ఉన్న ఋణాలు ,సామాజిక ఫించన్‌లు ఉన్నందున వాహన మిత్రలో నమోదు చేసుకుంటే ఇబ్బందులు తలెత్తుతాయనే అపోహలో ఈ పథకానికి దూరంగా ఉన్నారని వారందరికీ అవగాహన కల్పిస్తామని స్పష్టం చేసారు.అనంతరం లబ్దిదారులకు ఆన్‌లైన్ ద్వారా పథకం వర్తింపజేసారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఆర్టీవో రామ్ ప్రసాద్, సీనియర్ ఎంవిఐలు, జివివి.నరసింహరావు, సురేష్,రామ్ ప్రసాద్,లక్ష్మీ కిరణ్, ఏవివి.సత్యనారాయణ,స్థానిక కార్పొరేటర్ లంకే హేమతల, ఆటోయూనియన్ నాయకులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఎలియన్స్ కాలేజ్ ఆఫ్ మేనేజ్మెంట్‌లో ఫ్రెషర్స్ డే వేడుకలు



విశాఖపట్నం: ఎలయన్స్ కాలేజ్ ఆఫ్ మేనేజ్మెంట్ మరియు హోటల్ మేనేజ్మెంట్ పెట్రికర్-2019 ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్ను ఉడా చిల్డ్రన్స్ ఎరీన, సిరిపురం, విశాఖపట్నంలో శుక్రవారం ఉదయం మొదలయినది. సంస్థ వ్యవస్థాపకులు, డైరెక్టరు : డా కొల్ల సతీష్ కుమార్ గారు పెట్రికర్-2019 ఫ్రెషర్స్ డే సంబరాలను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ప్రథమ సంవత్సరం విద్యార్థినీ విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 2003 నాటికి 30 మంది విద్యార్థులతో మొదలైన సంస్థ నేడు 1200 మంది విదారులతో ప్రయాణం సాగించడంలో అధ్యాపకులు మరియు విద్యార్థులు ఎంతగానో కృషి చేసారు. సంస్థ విజయంలో ప్రత్యక్షముగాను, పరోక్షంగాను సహాయ సహకారాలందించిన అందరికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీ కార్తిక్ పండా, హోటల్ మేనేజ్మెంట్ విభాగ ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ అధ్యాపకుల సహాయ సహకారాల వల్ల మరియు విద్యార్థినీ విద్యార్థుల కృషి ఫలితంగా సంస్థ అభివృద్ధిని సాధించింది. ఆ కారణంగా విద్యార్థినీ విద్యార్థులకు హయత్, హిల్టన్, ఐటిసి, మారియట్, తాజ్, ఒబెరాయ్ గ్రూప్ మరియు మొదలగు వంటి ఐదు నక్షత్రాల హోటల్స్ లో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని సగర్వంగా చెప్పుకుంటున్నాము.

బి.శ్రీనివాసరావు బిజినెస్ మేనేజ్మెంట్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బహుళ జాతి కంపెనీలతో సత్సంబంధాలను కలిగి ఉండి, విద్యార్థినీ విద్యార్థుల మూడు సంవత్సరముల విద్య పూర్తయి నేరుగా కంపెనీలో పూర్తిస్థాయి ఉద్యోగులుగా చేరేందుకు అవసరమైన అన్ని వసతులను మా కళాశాల తరఫున కల్పిస్తున్నాం. దీనికి సంబంధించి ప్రత్యేకంగా శిక్షణా మరియు ఉపాధి అధికారిని సంస్థ ఏర్పాటుచేసింది.

వి.ఎస్.వి. శ్రీనివాస్ సీనియర్ కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ సంస్థ ప్రగతి సాధించడం కోసం విద్యార్థినీ విద్యార్థులకు విద్యతోపాటు వివిధ సాంస్కృతిక సాంకేతిక కార్యక్రమాలను నిర్వహిస్తుంటాము.



విద్యలోను, సాంస్కృతిక పరంగాను అన్ని రకాల సోపానాల ఫలితంగా మా కళాశాల 2014-2015 సంవత్సరాలలో యూనివర్సిటీ స్థాయిలో ఉన్నతంగా నిలిచింది.

ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పాటలు, నృత్యాలు, నాటికలతో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు. ఈ విధంగా ఎలయన్స్ కళాశాల ఫ్రెషర్స్ డేని విజయవంతంగా పూర్తిచేసుకుంది. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందము సమిష్టిగా పాల్గొని దిగ్విజయంగా కార్యక్రమం జరగడంలో సహకరించారు.

## ఈ పండగ సీజన్‌లో బజాజ్ ఫిన్ సర్వ్ వ్యక్తిగత రుణం

విశాఖపట్నం: దీపావళి పండగ దగ్గరకొచ్చేసింది. ఈ పండగ సీజన్‌లో మీ ఇంటిని సరికొత్తగా అలంకరించుకోవాలని అనుకుంటున్నారా? ఫర్నిచర్‌ను అప్‌గ్రేడ్ చేయడానికి, కుషన్లు, పరదాలు లాంటివి కొత్తవి వేయడానికి, పెయింట్ వేయించడానికి లేదా మీ ఇంటికి మరేదైనా పెద్ద ఖర్చు చేయడానికి.. ఇంటిని అందంగా చేయడానికి చాలా చేయవచ్చు. ప్రయోజనం అందిస్తూనే అందంగా కనిపించడాన్ని, వివిధ రకాల పనుల కాంట్రాక్టర్లతో ధర విషయంలో బేరసారాలు చేయడాన్ని సమతుల్యం చేసుకోవడం మాత్రం ఎంతో కష్టం. ఆయా పనులు చేయించుకోవడం లో వాటికి పట్టే సమయంతో పాటు అయ్యే వ్యయాన్ని కూడా లెక్కలేసుకోవాల్సి ఉంటుంది. ఇంటిని మెరుగుపర్చుకోవడంలో డబ్బు సరిపోక రాజీపడాల్సిన అవ్సరం లేదు. దీని కోసమే బజాజ్ ఫిన్ సర్వ్ రుణ, పెట్టుబడి విభాగమైన బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ గృహ మెరుగుదల కోసం వ్యక్తిగత రుణాన్ని అందించేందుకు సిద్ధంగా ఉంది. ఇబ్బంది లేని అప్లికేషన్ ప్రక్రియ ద్వారా డబ్బును వేగంగా పొందే అవకాశం కనిపిస్తోంది. మీ ఇంటి పునరుద్ధరణకు ఆర్థిక సహాయం పొందేందుకు ఒక మార్గం గృహ రుణం పొందడం.

## ఎంఐ 17 వీ5 హెలికాప్టర్ కూల్చివేత మానవ తప్పిదమే

న్యూఢిల్లీ : భారత వైమానిక దళం ఫిబ్రవరి 27న ఎంఐ-17 వీ5 హెలికాప్టర్‌ను కూల్చడం భారీ తప్పిదమని ఎయిర్ చీఫ్ మార్షల్ రాకేష్ కుమార్ సింగ్ భదౌరియా అన్నారు. ఎల్‌ఓసీ వద్ద భారత్, పాకిస్తాన్ యుద్ధ విమానాలు కాల్పులు జరిపిన రోజు జరిగిన ఈ ఘటనలో ఆరుగురు వాయుసేన సిబ్బంది, ఓ పౌరుడు మరణించిన సంగతి తెలిసిందే. ఇది తమ పొరపాటేనని, దీన్ని తాము అంగీకరించామని ఎయిర్ చీఫ్ స్పష్టం చేశారు. మన క్షిపణే యుద్ధ విమానాన్ని ఢీ కొందని, ఈ ఘటనకు బాధ్యులైన ఇద్దరు అధికారులపై చర్యలు చేపడతామని చెప్పారు. బాలాకోట్‌లో ఐఏఎఫ్ యుద్ధ విమానాలు బాంబుల వర్షం కురిపించిన మరుసటి రోజు శ్రీనగర్ సమీపంలోని బుద్గాం వద్ద ఎంఐ17 వీ5 హెలికాప్టర్ కూలిన సంగతి తెలిసిందే. ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను పర్యవేక్షించిన అధికారులు ఉదాసీనంగా వ్యవహరించారు.

# మూడో రోజు సఫారీలదే..

## సౌతాఫ్రికా 385/8



విశాఖపట్నం: భారత్‌తో తొలి టెస్టులో సౌతాఫ్రికా అద్భుతంగా ఆడింది. తొలి ఇన్నింగ్స్‌లో 34కే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన దక్షిణాఫ్రికాను ఓపెనర్ డీన్ ఎల్గర్(160: 287 బంతుల్లో 18 ఫోర్లు, 4సిక్సర్లు) ఆదుకున్నాడు. సహచర బ్యాట్స్‌మెన్ వరుసగా పెవిలియన్ బాటపట్టినా ఒంటరిగా పోరాడి జట్టును పటిష్ఠస్థితిలో నిలిపాడు. ఎల్గర్ మంచి పునాదివేయడంతో మిగతా బ్యాట్స్‌మెన్ అదే స్ఫూర్తితో విజృంభించారు.

డుప్లెసిస్(55) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో రాణించాడు. ఎల్గర్‌కు మంచి సహకారం అందించి అతనిపై ఒత్తిడి తగ్గించే ప్రయత్నం చేశాడు. డుప్లెసిస్ వెనుదిరగడంతో ఎల్గర్‌కు డికాక్(111: 163 బంతుల్లో 16ఫోర్లు, 2సిక్సర్లు) తోడయ్యాడు. పరిమిత ఓవర్ల తరహాలో డికాక్ బౌండరీలు బాదుతూ అద్భుత శతకం సాధించాడు. భారత బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ ఆధిపత్యం ప్రదర్శించారు. సంయమనంతో వీలుచిక్కినప్పుడల్లా బౌండరీలు బాదుతూ జట్టుకు భారీ స్కోరు అందించారు. మూడోరోజు, శుక్రవారం ఆటముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్‌లో 118 ఓవర్లు ఆడిన సౌతాఫ్రికా 8 వికెట్లకు 385 పరుగులు చేసింది. సఫారీలు ఇంకా 117 పరుగుల వెనుకంజలో ఉన్నారు.



ముత్తుస్వామి(12), కేశవ్ మహరాజ్(3) క్రీజులో ఉన్నారు. భారత బౌలర్లలో సీనియర్ స్పిన్నర్ అశ్విన్ ఐదు వికెట్లతో రాణించగా.. రవీంద్ర జడేజా రెండు, ఇషాంత్ శర్మ ఒక వికెట్ పడగొట్టారు. స్పిన్నర్ల ప్రభావం ఎక్కువగా ఉండటంతో భారత కెప్టెన్ విరాట్ కోహ్లీ ఆ ఇద్దరితోనే ఎక్కువ ఓవర్లు బౌలింగ్ వేయించాడు. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 502 పరుగుల వద్ద డిక్లేర్ చేసిన విషయం తెలిసిందే.

## నిరుపేద ఆటో డ్రైవర్లకు సీఎం రూ. 10 వేల ఆర్థిక సాయం

### రాష్ట్ర మత్స్య, మార్కెటింగ్ శాఖ మంత్రి మోపిదేవి వెంకటరమణ

విజయవాడ: ఎన్నికల హామీలను వంద రోజుల్లో నెరవేరుస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర మత్స్య, మార్కెటింగ్ శాఖ మంత్రి మోపిదేవి వెంకటరమణ అభిప్రాయపడ్డారు . నిరు పేదలైన ఆటో, ట్యాక్సీ డ్రైవర్ల సంక్షేమం కోసం ఏనాడూ ఏపార్టీ ఆలోచన చేయలేదని మంత్రి గుర్తు చేశారు. గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో వాహనమిత్ర లబ్దిదారులకు 10 వేల రూపాయల చొప్పున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి మోపిదేవితో పాటు బాపట్ల ఎంపీ నందిగం సురేశ్, ఎమ్మెల్యేలు షేక్ ముస్తఫా, మేరుగ నాగార్జున, విడదల రజనీ, అన్నాశివకుమార్, బొల్లా బ్రహ్మనాయుడు, ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు హాజరయ్యారు. అధికారంలోకి వచ్చిన వెంటనే



ముఖ్యమంత్రి ప్రజలకిచ్చిన హామీల్ని చిత్తశుద్ధితో అమలుచేస్తున్నారని మంత్రి అన్నారు .

### ఆటో, మాక్స్, క్యాబ్ డ్రైవర్లకు ఆర్థిక సాయం

# వైయస్ఆర్ వాహన మిత్ర




- నిరుపేదల పక్షపాతి సీఎం జగన్ మోహన్ రెడ్డి
- రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్

శ్రీకాకుళం : ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నిరుపేదల పక్షపాతి అని రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి ధర్మాన క ృష్ణదాస్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన వై.ఎస్.ఆర్. వాహనమిత్ర పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రికి నిరుపేదలు, కార్మికుల పట్ల ఎంతో ప్రేమ వున్నదన్నారు. తండ్రి వై.ఎస్.రాజశేఖర రెడ్డి వారసునిగా పేదలందరికీ పథకాలను అందిస్తున్నారని చెప్పారు. ఈ రోజు ఆటో డ్రైవర్లు, మాక్స్ డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లకు ఆర్థిక సాయం క్రింద రూ.10 వేల రూపాయలను అందించి వారిని ఆదుకుంటున్నారని తెలిపారు. ఇక నుండి ప్రతీ ఏటా వారికి ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇన్సూరెన్స్, మరమ్మతులు, ఫిట్‌నెస్ సర్టిఫికేట్ వంటి అవసరాలను తీర్చడానికి ఉపయోగపడుతుందని చెప్పారు. రాష్ట్రంలో లక్షా డెబ్బై మూడు వేల మంది ఆటో డ్రైవర్లకు పథకం వర్తింపచేయడం జరిగిందని, మన జిల్లాలో 10,452 మందికి ఈ పథకం ద్వారా లబ్ది చేకూరిందని తెలిపారు. నీతివంతమైన పాలనను అందించడంలో అందరూ సహకరించాలన్నారు. విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తూ, ఆరోగ్యశ్రీ, అమ్మ ఒడి పథకాలను అమలు చేయడం జరుగుతున్నదన్నారు. ఇల్లు లేని నిరుపేదలందరికీ నాలుగు విడతలలో ఇళ్ళపట్టాల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అక్టోబరు 15న రైతు భరోసా క్రింద రూ.12,500 లను అందించనున్నట్లు తెలిపారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందచేస్తున్నారని, గ్రామాలలో సచివాలయాలను నెలకొల్పి ప్రజల ముంగిటకే పాలనను అందిస్తున్నారని తెలిపారు. వై.ఎస్.ఆర్. వాహనమిత్ర నమోదులో మన జిల్లా 2వ స్థానంలో వుండడం హర్షదాయకమని చెప్పారు. వై.ఎస్.ఆర్ వాహన మిత్ర స్టిక్కరును ఆవిష్కరించారు. లబ్దిదారులకు ధ ృవపత్రాలను అందచేసారు. . ఏలూరు నుండి ముఖ్యమంత్రి ప్రసంగం ప్రత్యక్షప్రసారం జరిగింది. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైనది. అనంతరం లబ్దిదారులు తమ తమ అభిప్రాయాలను తెలిపారు.

ఈ కార్యక్రమానికి ఎచ్చెర్ల శాసన సభ్యుడు గొర్లె కిరణ్ కుమార్, జిల్లా కలెక్టర్ జె.నివాస్, రవాణా ఉప కమీషనరు డా.బి.సుందర్, రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.వి.రమణ, సురంగి మోహనరావు, తమ్మినేని చిరంజీవి నాగ్, రవాణా శాఖాధికారులు, వాహనమిత్ర లబ్దిదారులు, తదితరులు హాజరైనారు.

## శ్రీ మహాలక్ష్మి అమ్మవారిగా శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా అమ్మవారు

- శ్రీ శారదాపీఠ ప్రాంగణంలో ఘనంగా శరన్నవరాత్రి మహోత్సవాలు
- గోపూజ, గణపతి పూజ, మండపారాధనలు, శ్రీచక్రార్చన, చండీహోమాలు, ఇత్యాదులు
- నేడు విద్యాప్రాప్తికి సరస్వతీ దేవి పూజలు, సామూహిక అక్షరాభ్యాసములు
- శ్రీ శారదాపీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి మరియు ఉత్తరపీఠాధిపతి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి



పెందుర్తి : విశాఖ శ్రీ శారదాపీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారు మరియు ఉత్తరపీఠాధిపతి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి వారి ఆశీస్సులతో విశాఖ శ్రీ శారదాపీఠ ప్రాంగణంలో గల శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా శరన్నవ రాత్రి మహూత్సవాలు గురువందనంతో ప్రారంభమైనవి. ముందుగా గోపూజ, గణపతి పూజ, పుణ్యహవాచన కార్యక్రమాలను పూజ్య స్వామివారు ప్రారంభించారు. మండపారాధనాది కార్యక్రమాలు కూడా శాస్త్రోక్తంగా పండితులు నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారు శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా అమ్మవారికి విశేషాభిషేకం నిర్వహించారు. అలాగే శుక్రవారం ఉదయం చండీహూమం, శ్రీచక్రార్చన అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. నేడు శ్రీ శారదా స్వరూప రాజాశ్యామలా అమ్మవారు శ్రీ మహాలక్ష్మి అమ్మవారిగా భక్తులను అనుగ్రహించారు. సాయంత్రం వందలాది మంది మహిళలు కుంకుమ పూజలలో పాల్గొన్నారు. అనంతరం పూజ్యస్వామివారు అమ్మవారికి ఏకదశహారతులు ఇచ్చారు. అలాగే అశేషంగా తరలి వచ్చిన భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా అమ్మవారి సన్నిధిలో మూల నక్షత్రం సందర్భముగా నేటి ఉదయం సామూహిక అక్షారభ్యాసములు మరియు విద్యార్థిని విద్యార్థులచే సరస్వతీ పూజ నిర్వహించబడునని విశాఖ శ్రీ శారదాపీఠం ఒక ప్రకటనలో తెలిపింది.

## విజయలక్ష్మీ అలంకారంలో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారు


### దర్శించుకన్న వాసుపల్లి గణేష్ కుమార్



బురుజుపేట : విశాఖ నగరంలో గల శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవములలో భాగంగా శుక్రవారం శ్రీ అమ్మవారు శ్రీ విజయలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ అమ్మవారికి కలువపూలు పూజ జరిగినది. అనంతరం శ్రీచక్ర నవావర్ణార్చ జరిగినది. ఈ అలంకరణ దాతలు నూతన్ కుమార్ నాయుడు, సన్యాసి నాయుడు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్ని దర్శించుకొన్నారు. శనివారం 'శ్రీ విద్యాలక్ష్మి అలంకారములో అమ్మవారు దర్శనమిచ్చేదరు. అలాగే అమ్మవారి పుష్పయాగం పూజ నిర్వహింపబడును. శుక్రవారం అమ్మవార్ని దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యుడు వాసుపల్లి గణేశ్ కుమార్ దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు ఎన్.వి.వి.ఎస్.ఎస్.ఏ.ఎన్. రాజు, పి. శ్రీనివాస్, ఏ. త్రిమూర్తులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. సాయంత్రం జి. లలిత శ్రీనివాస్, విశాఖపట్నం వారిచే కూచిపూడి నృత్యం భక్తులను ఏంతగానో అలరించింది. శనివారం టి. కామేశ్వరి, విశాఖపట్నం వారిచే భక్తిరంజనీ నిర్వహించబడును.

# తీవ్రవాద నిర్మూలనకు స్వాట్ టీమ్ ఏర్పాటు

## రాష్ట్ర డి.జి.పి. గౌతమ్ సవాంగ్



ప్రకాశం : రాష్ట్ర డి.జి.పి. గౌతమ్ సవాంగ్ ఆదేశాలతో ప్రకాశం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సిద్ధార్థ కౌశల్, ప్రకాశం జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేయబడిన స్వాట్ టీమ్ (స్పెషల్ వెపన్ అండ్ టాక్టీస్) ఉభయ తెలుగు రాష్ట్రాలలో మొట్టమొదటిగా ప్రకాశం జిల్లాలోనే ఎస్పీ విబిన్నంగా ఆలోచించి స్వాట్ టీమ్ ను ఏర్పాటు చేయడం జరిగింది. మన దేశంలో స్వాట్ టీమ్ ఇంతకుముందు పంజాబ్ లోనే చండీఘర్, బెంగళూరు సిటీ, ఢిల్లీ రాష్ట్రాలలో మాత్రమే ఉన్నాయి.

ప్రస్తుతం మన భారత దేశాన్ని పట్టి పీడిస్తున్న పెద్ద సమస్య తీవ్రవాదం. తీవ్రవాదం - ఈ పదం వింటేనే సమాజానికి ఒక బెరుకు, కారణం ఇది బరితెగించిన ఉగ్రవాద చర్య. ఆ కారణంగా ఒక అభివృద్ధి కూడా నోచుకోని కొన్ని దేశాలు- శాంతి కాముక దేశమైన, అగ్రరాజ్యాలకు దీటుగా ఎదుగుతున్న మన భారత దేశంపై ద్వేషంతో - తీవ్రవాదంతో అలజడి స ృష్టించి, శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తూ, ప్రజాస్వామ్యాన్ని అల్లకల్లోలం చేసి, ప్రభుత్వాన్ని అస్థిర పరచాలని చూస్తున్న గతంలో మనము ఎన్నో సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాదులో, జన సమ్మర్థం ఎక్కువగా ఉండే ప్రాంతాలను, లక్ష్యంగా చేసుకొని జరిపిన వరుస బాంబు పేలుళ్ల తలుచుకుంటేనే ఇప్పటికీ మన ఒళ్ళు జలదరిస్తుంది. ప్రజలు సుఖశాంతులతో, సంతోషంగా బ్రతకాలంటే తీవ్రవాద నిర్మూలన జరగాలి.

ఈ తీవ్రవాదం రాజధాని ప్రాంతాలు, మహానగరాలకే పరిమితం కాకుండా చాప క్రింద నీరులా పట్టణాలు, పల్లెలకు వ్యాపించే ప్రమాదం లేకపోలేదని, ఆ ప్రమాదాలను ధీటుగా ఎదుర్కోవాలంటే జిల్లా స్థాయిలో ఒక "యన్.ఎస్.జి. అండ్ ఆక్టోపస్" "గ్రేహౌండ్స్" లాంటి ఒక శక్తివంతమైన సంస్థలను నెలకొల్పాలని లక్ష్యంతో సీఎం వై.యస్. జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర డి.జి.పి గౌతమ్ సవాంగ్ ఆదేశాలతో ప్రకాశం జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ జిల్లా పోలీసు శాఖలో ఉండే మెరికల్లాంటి సిబ్బందిని ఎంపిక చేసి తన స్వీయ పర్యవేక్షణలో యన్.ఎస్.జి. అండ్ ఆక్టోపస్ ఇన్‌స్పెక్టర్స్‌చే శిక్షణ ఇప్పించినారు. స్వాట్ టీమ్ యొక్క ముఖ్య ఉద్దేశం పట్టణ ప్రాంతం నందు ఏదైనా ఉగ్రవాద చర్యలు చోటు చేసుకున్నప్పుడు వారిని హతమర్చి శాంతిభద్రతలు కాపాడుట. స్వాట్ టీమ్‌గా ఏర్పాటుకు ప్రత్యేక శిక్షణ అవసరం ఎందుకనగా సాధారణ పోలీస్ సిబ్బంది కంటే వీరు ప్రత్యేక నైపుణ్యం కలిగి ఉంటారు.

ప్రకాశం జిల్లాఎస్పీ ఈ స్వాట్ టీమ్ బ ృందంను అనేక కఠిన పరీక్షల ద్వారా వడపోసి దానినుండి బెస్టాఫ్ 25 మందిని ఎంపిక చేయడం జరిగింది. బృందంలోని సభ్యులకు నాలుగు నెలల పాటు ఏ.ఆర్. డి.ఎస్.పి ఎ.రాఘవేంద్ర రావు, ఆర్.ఐ, యు. నాగేశ్వరావు మరియు ఆక్టోపస్ ఇన్‌స్పెక్టర్స్ ఏ. పాపారావు, ఎన్. శ్రీనివాసులు ఆధ్వర్యంలో యన్.ఎస్.జి మరియు ఆక్టోపస్, తరహాలో కఠిన శిక్షణను ప్రకాశం జిల్లా పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ నందు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ గౌతమ్సవాంగ్ స్వాట్ టీం ప్రదర్శనను చూచి, స్వాట్ పనితీరు అద్భుతంగా ఉన్నదని ప్రపంచస్థాయి శిక్షణకు ఏమాత్రం తీసి పోదని ప్రశంసించారు. ఉత్తమ ప్రదర్శన నిర్వహించిన సభ్యులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు సిద్ధార్థ కౌశల్ పర్యవేక్షణలో ముఖ్య అతిధులుగా ఏపీ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డి. గౌతమ్ సవాంగ్, ప్రకాశం జిల్లా కలెక్టర్ పోల భాస్కర్, జిల్లాలోని అందరు డిఎస్పీలు, సిఐలు, ఆర్.ఐ.లు, ఎస్.ఐ.లు, ఆర్. ఎస్. ఐ. లు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. స్వాట్ టిమ్‌లో ప్రతిభ కనబరిచిన వారికి ఏపీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మరియు ఉన్నత అధికారులచే రివార్డ్స్ మరియు కమండేషన్ సర్టిఫికెట్స్ అందజేసినారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com